www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
20
గురువారం 31-8-2017



వ్యక్తిగత, పరిసరాల

పరిశుభ్రతే లక్ష్యంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో స్వచ్ఛపఖ్వాడా నిర్వహణకు జిల్లావిద్యాశాఖ సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్1 నుంచి 15 రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో భాగంగా వివిధ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ప్రేరణ కల్పిస్తారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు శుభ్రపరచడం, మల, మూత్ర విసర్జన తర్వాత చేతులు కడుక్కోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తారు. ర్యాలీలు, స్పెషల్ డ్రైవ్‌ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా ఏర్పాట్లుచేస్తున్నారు.

పరిశుభ్రతే లక్ష్యంగా

స్వచ్ఛపఖ్వాడా

- 1 నుంచి 15వరకు అమలు
- అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు
- విద్యార్థులతో ర్యాలీలు, స్పెషల్ డ్రైవ్‌లు
- ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి అధికారులు

◆ మంచిర్యాల టౌన్

2



పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు (ఫైల్)

కోల్‌బెల్ట్‌వ్యాప్తంగా

అక్టోబర్ 5న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఆయా పార్టీలు పావులు కదుపుతున్నాయి. ఆరు జిల్లాల పరిధిలోని 11 ఏరియాల్లో జరగనున్న ఈ ఎన్నికలు, 2019లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను ఎంతో కొంత ప్రభావితం చేస్తాయి. అందువల్ల అన్నిపార్టీలకూ ప్రతిష్ఠాత్మకంగా మారడంతో అనుబంధ సంఘాల తరుపున ప్రచారానికి నాయకులు సిద్ధమయ్యారు. ఇప్పటికే రాజధాని కేంద్రంగా చర్చల్లో తలమునకలవుతుండగా, ఒకటి రెండు రోజుల్లో నల్లనేలకు క్యూకట్టనున్నారు.

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

9

నాయకులొస్తున్నారు!



- 'గుర్తింపు' ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీల పావులు
- అనుబంధ సంఘాల తరుపున ప్రచారానికి నేతల ఏర్పాట్లు
- ఇప్పటికే చర్చల్లో తలమునకలు
- ఒకటి రెండు రోజుల్లో ప్రచారానికి ఊపు

రైతు సంక్షేమమే

రాష్ట్రప్రభుత్వ ధ్యేయం

రైతుసంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందులో భాగంగానే రైతుసమన్వయ సమితులు ఏర్పాటుచేస్తున్నామని దేవాదాయ, గృహనిర్మాణశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చెప్పారు. జిల్లా పర్యటనలో భాగంగా హాజీపూర్, బెల్లంపల్లి మండలాల్లో పర్యటించిన ఆయన, ఆయాచోట్ల ఏర్పాటుచేసిన సమావేశాల్లో మాట్లాడారు. డిసెంబర్ 31లోగా ఇంటింటికీ తాగునీరు అందజేస్తామన్న మంత్రి, పేదలందరికీ దశలవారీగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని స్పష్టం చేశారు.

◆ మంచిర్యాల రూరల్/ బెల్లంపల్లి టౌన్

7



బెల్లంపల్లిలో డబుల్‌బెడ్ రూం ఇండ్ల రికార్డులను పరిశీలిస్తున్న మంత్రి

పదవీ విరమణ శుభాకాంక్షలు...
మృదుస్వభావి, కార్యదీక్షాపరులు, నిరాడంబరులు, సేవాతత్పరులు, వృత్తినే దైవంగా భావించి గత 29 సం॥లుగా A.E నుండి C.E గా అంచెలంచెలుగా ఎదిగి NPDCL లో ఎనలేని సేవలందించిన శ్రీ పి. సత్యనారాయణ గౌడ్ గారు నేడు పదవీ విరమణ చేయుచున్న శుభసందర్భంగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు... వారి శేష జీవితం సుఖసంతోషాలతో... ఆయురారోగ్యాలతో... విలసిల్లాలని ఆకాంక్షిస్తూ....



శ్రీమతి, శ్రీ
పెరుమాళ్ళ వసంత - సత్యనారాయణ గౌడ్ గారు
Chief Engineer-TSNPDCL, Wgl.
With Best Compliments from ...
N. సురేష్ రావు ప్రెసిడెంట్
A. నాగరాజు జనరల్ సెక్రెటరీ
M. శ్రీనివాస్ రావు ట్రెజరర్
K. లింగారావు ఉపాధ్యక్షులు
V. వేణుగోపాల్ రెడ్డి జాయింట్ సెక్రెటరి
M. ప్రవీణ్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రెటరి
A. మహేందర్ రెడ్డి వరంగల్ ఇంఛార్జ్
K. రామ్‌రెడ్డి కరీంనగర్ ఇంఛార్జ్
A. నాగేశ్వర రావు ఖమ్మం ఇంఛార్జ్
N. నరేష్ రెడ్డి నిజామాబాద్ ఇంఛార్జ్
K. నామ్‌దేవ్ ఆదిలాబాద్ ఇంఛార్జ్
NPDCL PROJECT CONTRACTORS WELFARE ASSOCIATION
(Redg. No. 837/2013)
ADILABAD, NIZAMABAD, KARIMNAGAR, KHAMMAM and WARANGAL. TELANGANA

ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు

- కలెక్టర్ ఆర్వీ కర్ణన్
- రాంచెరువు, 324 సర్వే నంబర్‌లోని ఆక్రమణల పరిశీలన

9

ఇంటర్వ్యూ
I.N.T.E.R.V.I.E.W

గ్రంథాలయాల అభివృద్ధే ధ్యేయం

పాలకుర్తి ప్రభాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి



మందమర్రి: మంచిర్యాల జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధే ధ్యేయంగా పకడ్బందీ ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పాలకుర్తి ప్రభాకర్ చెప్పారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో సాహిత్యంతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించే, పోటీపరీక్షలకు ఉపయోగపడే అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్ర: జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జ: జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. ఇందులో భాగంగా అన్ని గ్రంథాలయాల్లో పుస్తకాల పెంపు కోసం, కంప్యూటర్ల ఏర్పాటు కోసం, అవసరమైన చోట పక్కా భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులుమంజూరైతే జిల్లాలో గ్రంథాలయాలు మరింత అభివృద్ధి చెందుతాయి.

ప్ర: జిల్లాలో ఎన్ని గ్రంథాలయాలు ఉన్నాయి?

జ: కొత్తగా ఏర్పడ్డ మంచిర్యాల జిల్లాలో 14 గ్రంథాలయాలున్నాయి. మరో మూడు కొత్త మండలాలు ఏర్పడ్డాయి. హాజీపూర్, నస్పూర్, భీమారంలో కొత్తగా గ్రంథాలయాలను ఏర్పాటుచేయాల్సి ఉన్నది. గ్రంథాలయంలో ప్రధానంగా సాహిత్యం, చారిత్రక, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటులో ఉంచాం.

ప్ర: జిల్లాలోని అన్ని గ్రంథాలయాలకు గ్రంథ పాలకులున్నారా?

జ: జిల్లాలో అన్ని గ్రంథాలయాలకు గ్రంథపాలకులు లేరు. ప్రస్తుతం ఎనిమిది మంది గ్రంథపాలకులు పని చేస్తుండగా, ఆరుగురు ఇన్‌చార్జిలుగా కొనసాగుతున్నారు. వీరందరికీ అసిస్టెంట్లు ఉండాల్సి ఉన్నా లేరు. కేవలం ఐదు మండలాల్లో మాత్రమే అసిస్టెంట్లు ఉన్నారు. ఆయా పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయాల్సిన అవసరముంది.

ప్ర: గ్రంథాలయాల సమయపాలన ఎలా ఉంటుంది?

జ: ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రంథాలయాలు పనిచేస్తాయి. కరెంటు ఉన్నచోట సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు కొనసాగుతాం ఓ.ఎవరైనా గ్రంథాలయాలు తెరవకుండా నిర్లక్ష్యం చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. పాఠకులు ఈ విషయాన్ని మా దృష్టికి తీసుకవస్తే సక్రమంగా తెరిచేలా చూస్తాం.

ప్ర: గ్రంథాలయాల్లో ఎంతమంది సిబ్బంది ఉన్నారు? ఏయే సౌకర్యాలు కల్పిస్తున్నారు?

జ: జిల్లాలో గ్రంథాలయాలకు సంబంధించి ఆరుగురు సీనియర్ అసిస్టెంట్లు, ఒక జూనియర్ అసిస్టెంట్, ఇద్దరు రికార్డు అసిస్టెంట్లు, ఇద్దరు లైబ్రేరియన్లు ఉన్నారు. అన్ని గ్రంథాలయాల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు ఉండాలి. కానీ లేనందున మా శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవడం ద్వారా మేధాశక్తి పెంపొందడంతో పాటు పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చు.



పరిశుభ్రతే లక్ష్యంగా స్వచ్ఛ పఖ్వాడ

- సెప్టెంబర్1 నుంచి 15 వరకు అమలు
- అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు
- విద్యార్థులతో ర్యాలీలు, స్పెషల్ డ్రైవ్‌లు
- ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి అధికారులు

మల, మూత్ర విసర్జన అనంతరం చేతులను శుభ్రం చేసుకుంటున్న విద్యార్థులు(ఫైల్)



మంచిర్యాల టౌన్: జిల్లాలోని అన్ని పాఠశాలల్లో సెప్టెంబర్ 1 నుంచి 15 వరకు స్వచ్ఛపఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రంగంలోకి దిగిన రాష్ట్రసర్కారు, అన్ని యాజమాన్యాల కింద పనిచేస్తున్న విద్యాలయాల్లో స్వచ్ఛ పఖ్వాడాను విధిగా నిర్వహించాలంటూ విద్యాశాఖ సంచాలకులతోపాటు సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు ఈ నెల 29న ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపట్టేందుకు జిల్లా విద్యాశాఖాధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

● స్వచ్ఛభారత్‌లో భాగంగా..

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ లో భాగంగా పాఠశాలల్లో ప్రత్యేకంగా స్వచ్ఛపఖ్వాడా అమలుచేయనున్నారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఇప్పటికే పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించినప్పటికీ తాజాగా స్వచ్ఛపఖ్వాడా కింద 15 రోజుల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంద్రం ప్రణాళికలు రూపొందించింది. విద్యార్థులను స్వచ్ఛతపై కార్యోన్ముఖులను చేయడం ద్వారా నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు, ఇరుగుపొరుగువారిని చైతన్యపరచాలనేది ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తున్నది. కార్యక్రమంలో భాగంగా పక్షం పాటు పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతారు. స్వచ్ఛ భారత్ పథకంపై వ్యాసరచన, డ్రాయింగ్, నినాదాలు తదితర అంశాల్లో పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేస్తారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో టాయ్‌లెట్లను శుభ్రపరచడం, మల, మూత్రాల విసర్జన అనంతరం సబ్బుతో చేతులు కడుక్కోవడంపై అవగాహన కల్పిస్తారు. స్వచ్ఛభారత్‌పై బాలబాలికలకు ప్రేరణ తరగతులు నిర్వహించడంతోపాటు అంటువ్యాధులు సోకకుండా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తారు. ప్రజల్లో స్వచ్ఛభారత్‌పై చైతన్యం కలిగించేందుకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తారు. పరిశుభ్రతపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం ద్వారా విద్యార్థులను కార్యోన్ముఖులను చేసేందుకు ఉపాధ్యాయులు సన్నద్ధమవుతున్నారు.

● జిల్లావ్యాప్తంగా 1054 పాఠశాలల్లో అమలు..

స్వచ్ఛపఖ్వాడా కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అమలు చేసేందుకు డీఈఓ నేతృత్వంలో జిల్లా విద్యాశాఖ అధికారులు సిద్ధమయ్యారు. జిల్లాలో 566 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలుండగా 18 గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలున్నాయి. అలాగే ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు 101, ప్రైవేట్ పాఠశాలలు 86 ఉన్నాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 147 ఉండగా, ప్రైవేటువి 86 ఉన్నాయి. హయ్యర్ సెకండరీ పాఠశాలు 13 ఉండగా, మూడు మదర్సాలున్నాయి. ఆయా విద్యాలయాల్లో స్వచ్ఛపఖ్వాడా కార్యక్రమాన్ని ప్రతిరోజూ ఒక నిర్దిష్ట సమయంలో నిర్వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

● పాఠశాల స్థాయిలోనే అవగాహన అవసరం

-గుండేటి యోగేశ్వర్, గ్రీన్‌కోర్ రాష్ట్ర శిక్షకుడు



స్వచ్ఛతపై పాఠశాలస్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. స్వచ్ఛపఖ్వాడా కార్యక్రమాన్ని పాఠశాలల్లో నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించడం శుభ పరిణామం. విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కృషి చేయాలి. వారానికోసారైనా ప్రార్ధనసమయంలో అవగాహన కల్పించాలి. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తే ప్రోత్సాహకరంగా ఉంటుంది.

● ఉపాధ్యాయులు విధిగా అమలు చేయాలి

-రవికాంతరావు, జిల్లా విద్యాశాఖాధికారి



స్వచ్ఛపఖ్వాడా కార్యక్రమాన్ని అన్ని పాఠశాలల్లో విధిగా అమలయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమాల్లోని అంశాలను విద్యార్థులతో చేయించేలా పర్యవేక్షించాలి. చేపడుతున్న కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలి. స్వచ్ఛపఖ్వాడాపై నిర్లక్ష్యం చేస్తే కఠినచర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

ఆధ్యాత్మికం

గూడెం ఆలయంలో ప్రత్యేక పూజలు..



కొలువుదీరిన శ్రీ సత్యదేవుడు

- గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో ఉదయం 5 గంటల నుంచి 7 గంటల వరకు సుప్రభాతం, ఆరాధన, బాలబోగము.
- ఉదయం 7 గంటల నుంచి ధర్మదర్శనము, స్వామి తీర్థప్రసాదం వితరణ అర్చకుల పూజలు
- మధ్యాహ్నం 12:15 గంటలకు స్వామివారికి మహా నివేదన, హారతి, మంత్రపుష్పం.
- గూడెం దేవస్థానాన్ని మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు మూసివేస్తారు.
- ఆ సమయంలో ఆలయ కౌంటర్లు, కార్యాలయాలు కూడా మూసి ఉంటాయి.
- సాయంత్రం 6 గంటల నుంచి స్వామి వారికి బోగము, హారతి, మంత్రపుష్ప నివేదన.
- రాత్రి 7 గంటల సమయంలో గూడెం ప్రధానాలయం మూసివేస్తారు.

శ్రీసత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు ఇలా..

- శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాల మొదటి బ్యాచ్ ఉదయం 9 గంటలకు, రెండో బ్యాచ్ ఉదయం 11గంటలకు, మూడో బ్యాచ్ సాయంత్రం 3.30 గంటల నుంచి నిర్వహిస్తారు. వ్రతం ఆచరించే భక్తులు పూలు పండ్లు, కొబ్బరికాయలు, మంగళహారతిప్లేటు, మాణిక్యాలు, చెంబు, గ్లాస్‌ను వెంటతెచ్చుకోవాల్సి ఉం టుంది. మిగిలిన సామూహిక వ్రత పూజా సామగ్రి ఆలయంలోనే అందజేస్తారు.

Employee Voice

ఉద్యోగి వాయిస్

సీపీఎస్ విధానం రద్దుచేయాలి

-రాజగట్టయ్య, టీటీయూ జిల్లా అధ్యక్షుడు



మందమర్రి: తెలంగాణ ప్రభుత్వం సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేస్తూ తక్షణమే నిర్ణయం తీసుకోవాలి. ఉద్యోగ, ఉపాధ్యాయు లకు తీవ్ర నష్టం కలిగిస్తున్న ఈ విధానంపై పోరాడుతున్నాం. విధుల్లో ఉన్నంతకాలం విద్యాభివృద్ధికి పాటుపడిన ఉపాధ్యాయులకు ఉద్యోగ విరమణ తరువాత పెన్షన్ రాని దుస్థితి ఉంటుంది. తినడానికి తిండి లేక అలమటించాల్సి వస్తుంది. ఇప్పటికే చాలా మంది ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ పొందారు. ఇంకా చాలా మంది ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్నారు. సెప్టెంబర్ 1 సీపీఎస్‌కు వ్యతిరేకంగా విధుల బహిష్కరణ, ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రభుత్వం దిగిరాకుండా ఆందోళనను మరింత ఉధృతం చేస్తాం. ఆ తర్వాత జరిగే పరిణామాలతో మాకెలాంటి సంబంధం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.

ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరి మృతి

● మరొకరికి తీవ్ర గాయాలు

ఆసిఫాబాద్‌రూరల్: ఆసిఫాబాద్ మండలంలోని బాబాపూర్ గ్రామ సమీపంలో బుధవారం ట్రాక్టర్, మోటార్‌సైకిల్ ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. వాంకిడి మండలం సవ్వాతి గ్రామానికి చెందిన కినక చిన్ను, రత్నాకర్‌లు ద్విచక్ర వాహనం (టీవీఎస్ ఎక్సెల్)పై ఆసిఫాబాద్ మండలం మోవాడ్ గ్రామానికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ బాబాపూర్ గ్రామ సమీపంలో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చిన్ను, రత్నాకర్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆసిఫాబాద్‌లోని ప్రభు త్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనం తరం మంచిర్యాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్ను(17) మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

రత్నాకర్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో కరీంనగర్‌కు తరలించారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



క్షతగాత్రులకు చికిత్స నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

'భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం'

జైనూర్: భూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జేసీ అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న తమకు పహాణీలు పంపిణీ చేయాలని గిరిజనేతరులు దరఖాస్తు చేసుకునారు. ప్రజావాణిలో 19 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ శంకర్‌గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌ఐ బాబు సింగ్, వీఆర్వోలు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

జన్నారం: మండలంలోని పొన్కల్ గ్రామ పంచాయతీ పరిధి ధర్మారం రోడ్డు ఈద్గా సమీపంలో చింతల మల్లేష్, తనుగుల శ్రీనివాస్‌గౌడ్, ఆకుల ప్రశాంత్, సుగుణాకర్‌రావు, ఎండీ సమీర్‌లు పేకాట ఆడుతుండగా ఎస్సై రమేష్‌గౌడ్ దాడిచేసి పట్టుకున్నట్లు తెలిపారు. పక్కా సమాచారంతో దాడిచేసి ఐదుగురిని పట్టుకొని వారి వద్ద నుంచి 1,590 రూపాయలను స్వాధీనపర్చుకొని కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

భార్య ఆత్మహత్యకు కారకుడైన భర్తకు జైలుశిక్ష

జన్నారం: మండలంలోని కామన్‌పల్లి గ్రామానికి చెందిన తేజావత్ భరత్‌నాయక్‌కు బుధవారం లక్షెట్టిపేట జడ్జి వెంకటేశ్వర్లు 11 సంవత్సరాల జైలు శిక్ష, రూ. పది వేల జరిమానా విధించినట్లు ఎస్సై రమేష్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం.. భరత్‌నాయక్‌కు రోటిగూడ గ్రామానికి చెందిన వసంతతో వివాహమయింది. వివాహమైన రెండు సంవత్సరాల అనంతరం అదనపు కట్నం కావాలని వేధింపులకు గురి చేయడంతో వసంత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన పోలీసులు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంతో బుధవారం నిందితుడికి 11 సంవత్సరాల జైలుశిక్ష, పది వేల రూపాయల జరిమానా విధించారు.

ఈ కేసు దర్యాప్తులో చురుగ్గా వ్యవహరించిన ఏఎస్సై ఉమామోద్దీన్‌ను జడ్జితో పాటు పోలీస్ అధికారులు అభినందించారు.

వైద్యం అందక కర్జెల్లిలో అయిదు గేదెల మృతి



మృతి చెందిన గేదెల వద్ద బాధితుడు

చింతలమానెపల్లి: మండలంలోని కర్జెల్లి గ్రామానికి చెందిన బెల్లబోయి బాలయ్యకు చెందిన అయిదు గేదెలకు సకాలంలో వైద్యం అందక మంగళవారం రాత్రి మృతి చెందాయి. వాటి విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుంది. పశువైద్యాధికారికి పలు మార్లు ఫోన్ చేసి గేదెలకు సంబంధించి రోగాల గురించి వివరించేందుకు ప్రయత్నించినా స్పందించక పోవడం, కనీసం సిబ్బందిని పంపించక పోవడంతోనే గేదెలు మృతి చెందాయని బాధితుడు వాపోయాడు. ఊరి చివర గేదెల కళేబరాలను పడవేసి విషయాన్ని విలేకరుల దృష్టికి తీసుకు వచ్చాడు. ప్రభుత్వం నుంచి తమకు సహాయం అందించాలని బాధితుడు వేడుకొంటున్నాడు.

ఈ సంఘటనపై ఫోన్‌లో వైద్యాధికారిని సంప్రదించగా కర్జెల్లి గ్రామంలో మూడు రోజుల క్రితమే టీకాలు వేశామని మరోసారి అన్ని పశువులకు టీకాలు వేస్తామన్నారు. గేదెలు మృతి చెందిన తరువాత బాధితుడు తమ దృష్టికి తీసుకు వచ్చాడని తెలిపారు.

సింగరేణిలో ఓట్లు అడిగేందుకు వచ్చే

ప్రజాప్రతినిధులను తరిమికొట్టండి

● శ్రీరాంపూర్ ఏరియా హెచ్‌ఎమ్మెస్ ఉపాధ్యక్షుడు పేరం రమేశ్

జైపూర్: కార్మికుల బాగోగులు పట్టించుకోని ప్రజా ప్రతినిధులైన ఎంపీలు, ఎమ్మెల్యేలు సింగరేణి ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వస్తే కార్మికులు తరిమికొట్టాలని శ్రీరాంపూర్ ఏరియా హెచ్‌ఎమ్మెస్ ఉపాధ్యక్షుడు పేరం రమేశ్ పిలుపునిచ్చారు. బుధవారం ఇందారం 1ఏ గని ఆవరణలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల ఓట్లు అడిగే హక్కు ఎంపీలు, ఎమ్మెల్యేలకు లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. విధులు నిర్వరిస్తున్న గని కార్మికులు ప్రమాదాల్లో మృతి చెందినా, ఎమర్జెన్సీని తలపించే విధంగా సింగరేణి యాజమాన్యం ప్రవరిస్తున్నా ఎంపీలు, ఎమ్మెల్యేలు ఏనాడు కార్మికుల పక్షాన నిలబడలేదని ఆరోపించారు. కల్లబొల్లి మాటలు, అభూత కల్పనలతో కార్మికుల ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల రెక్కల కష్టమైన సింగరేణి లాభాలను సీఎస్‌ఆర్ నిధుల పేరుతో డివిడెండ్ రూపంతో ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, టీబీజీకేఎస్ నాయకులు నోరు మెదపకుండా ఉండటంతో కార్మికులు నష్టపోవాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు. కొత్త కొలువులు తీసుకొస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి భూగర్భ గనులు ప్రారంభించకుండా ఓపన్‌కాస్ట్ గనులు ఏర్పాటు చేస్తూ పోలీసుల పహారాలో నడిపిస్తున్నాడని ఆరోపించారు. 1998 నుంచి ఇప్పటి వరకు 3 పర్యాయాలు ఏఐటీయూసీ ఒక దఫా ఐఎన్‌టీయూసీ, ఒక దఫా టీబీజీకేఎస్‌లు గుర్తింపు సంఘంగా వ్యవహరిస్తూ సింగరేణిని నిర్వీర్యం చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను పట్టింపు చేయకుండా కార్మికుల కష్టనష్టాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కార్మిక సంఘాలకు ఓటు వేయకుండా నిలదీయాల్సిన అవసరమున్నదని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా హెచ్ ఎమ్మెస్‌లో చేరిన పలువురు కార్మికులకు కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేంద్ర కమిటి కార్యదర్శి జీవన్ జోయల్, బ్రాంచ్ కార్యదర్శి తిరుపతిగౌడ్, ఐకే గ్రూప్ కార్యదర్శి తిప్పారపు సారయ్య, పిట్ కార్యదర్శి మీస కొమురయ్య పాల్గొన్నారు.



కండువాలు కప్పి కార్మికులను హెచ్చెమ్మెస్‌లో చేర్చుకుంటున్న పేరం రమేశ్



లెక్చరర్ ట్రైనింగ్

★ **లెక్చరర్స్‌కు శిక్షణ** :- నీట్, జెఇఇ, మెయిన్స్, లెక్చరర్స్‌కు & ఐఐటి ఫౌండేషన్ టీచర్స్ మరియు ప్రిన్సిపాల్స్‌కు శిక్షణ ఇవ్వబడును. **బలరాం:9885526890. facultypoint@gmail.com.**

AJH-11522

మా చిత్రంలో మీకు నటించే అవకాశం

●శ్రీకాంత్, ఆలీ చిత్రాలకు దర్శకత్వం వహించిన పార్థసారధి పర్యవేక్షణలో శ్రీ ఉషోదయ క్రియేషన్స్‌పై భారీ వ్యయంతో నిర్మిస్తున్న క్రైమ్, హర్రర్, యూత్‌ఫుల్ మూవీ Sep 19 నుండి రెగ్యులర్ షూటింగ్ కొత్తవారికి నటించే అవకాశం HYD ఫోన్:9951653503, వాట్సాప్: 8143198619

AJH-11939

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్



తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ
జిల్లా కార్యాలయము :: మంచిర్యాల

లేఖ నం.PDS.106/Stage-II/2017 తేది : 28-08-2017

టెండరు ప్రకటన (స్టేజ్-II రవాణా)

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ లి. మంచిర్యాల, వారు క్రింద తెలుపబడిన ఆరు (06) మండలస్థాయి గోదాముల నుండి మరియు నిలువ గోదాముల నుండి సంబంధిత మండలములో గల చౌక ధరల దుకాణములకు బియ్యం మరియు ఇతర నిత్యవసర సరుకులు మరియు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం బియ్యాన్ని స్కూల్ పాయింట్‌కు రవాణాచేయుటకు గాను సం: 2017-18 అనగా 01.09.2017 నుండి 31.03.2018 వరకు దూరంతో సంబంధం లేకుండా పరిమాణం క్వింటాలు ఒక్కంటికి ప్లాటు రేటు ప్రకారం ఈ దిగువ తెలుపబడిన MLS Points ల కొరకు టెండర్ పిలవడం జరుగుతుంది.

మండలస్థాయి గోదాములు

1. మంచిర్యాల 2. లక్షెట్టిపేట 3. బెల్లంపల్లి 4. తాండూరు 5. చెన్నూర్ 6. కోటపల్లి మండల స్థాయి గోదామునకు కేటాయింపులు బియ్యం, చెక్కర, గోధుములు, ఉప్పు మరియు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇతర సరుకులను, వాటి ప్రకారం ఈక్రింది విధముగా నిర్ణయించడమైనది. విజయవంతమైన టెండరుదారులు ఈక్రింది విధముగా సెక్యూరిటి డిపాజిట్లు మరియు బ్యాంకు గ్యారంటీ మండలస్థాయి గోదాముయొక్క అలాట్మెంట్ ప్రకారం కట్టవలెను.

ఆసక్తి కలిగిన వారు టెండరు ఫారములు (బదిలీకి వీలులేని) మరియు (తిరిగి చెల్లిచబడనివి) రూ :12,000.00 జిల్లా మేనేజర్, పౌరసరఫరాల సంస్థ, మంచిర్యాల (District Manager, TSCSCL, Mancherial Payable at Mancherial) గారి పేరు మీద డి.డి. చెల్లించి అన్ని పనిదినములలో పొందవచ్చును. టెండరు ఫారములతో పాటు క్రింది తెలిపిన పట్టిక ఆధారముగా నిర్ణయించిన దరావత్తు డి.డి. ని కూడా జతపరచవలెను. చెక్కులు స్వీకరించబడవు.

ధరావత్తు మరియు ఇతర వివరములు

తరగతి	మండలస్థాయి గోదాము	నిత్యవసర సరుకుల రవాణా సామర్ధ్యము	ధరావత్తు రూ.	సెక్యూరిటీ డిపాజిట్	బ్యాంక్ గ్యారంటీ
మొదటి తరగతి	1 చెన్నూర్ 2 కోటపల్లి	500 మెట్రిక్ టన్నులు	50,000.00	1,50,000.00	1,75,000.00
రెండవ తరగతి	3 బెల్లంపల్లి 4 తాండూరు	501 మె.టనుండి 800 మె.ట వరకు	75,0000.00	1,75,000.00	2,25,000.00
మూడవ తరగతి	5 మంచిర్యాల 6 లక్షెట్టిపేట	801 మె.ట పైన	1,00,000.00	2,50,000.00	3,50,00.00

ప్రతి టెండరుదారు టెక్నికల్ మరియు ఫైనాన్షియల్ టెండరు వేరువేరుగా దాఖలు చేయవలెను. టెండరు దాఖలు చేయుటకు ముందు సంబంధిత నియమ నిబంధనలు క్షుణ్ణంగా పరిశీలించుకోగలరు.

టెండరు వివరములు

టెండరు ఫారాల అమ్మకం తేది: 30.08.2017 నుండి 06.09.2017 మద్యాహ్నం 12.00గం. వరకు	టెండరు దాఖలు తేది : 30.08.2017 నుండి 06.09.2017 మద్యాహ్నం 02.00 గం. వరకు	టెండరు దాఖలు తేది : 06.09.2017 సమయం సాయంత్రం 04.00 గం.లకు
జిల్లా మేనేజరు, పౌర సరఫరాల సంస్థ లి., మంచిర్యాల గారి నుండి పొందవచ్చును.	జిల్లా మేనేజరు, పౌర సరఫరాల సంస్థ లి., మంచిర్యాల గారి వద్ద సమర్పించవలెను.	సంయుక్త కలెక్టర్ గారి చాంబర్ యందు కలెక్టర్ ఆఫీసు, మంచిర్యాల

1. ఒకవేళ పైన పేర్కొన్న తేదీలు సెలవు దినాలుగా ప్రకటించినట్లైతే ఆ మరుసటి పనిదినములలో అదే సమయానికి టెండర్లు స్వీకరించడం, తెరవడం జరుగుతుంది.
2. టెండరు ఫారాలు, షరతులు, నిబంధనలు మరియు ముసాయిదా ఒప్పందముతో కూడిన టెండరు షెడ్యూలు (బదిలీకి వీలులేని) జిల్లా మేనేజరు, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, లి. మంచిర్యాల కార్యాలయములో పొందవచ్చును. అందుకుగాను ఏదైనా జాతీయ బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్ట్‌ను సమర్పించవలెను. ఇతర వివరముల కొరకు జిల్లా మేనేజర్ గారిని సంప్రదించగలరు.
3. ప్రతి టెండరు దారు తప్పనిసరిగా 500 మెట్రిక్ టన్నులు సామర్ధ్యం గల మండలస్థాయి గోదాముల కొరకు రెండు (02) స్వంత లారీలు మరియు ఒకటి (01) అద్దె వాహనం (ఒక్కొక్కటి 10.000 మె.ట) 501 మె.ట. నుండి 800 మె.ట వరకు సామర్ధ్యం గల మండలస్థాయి గోదాముల కొరకు మూడు (03) స్వంత లారీలు మరియు ఒకటి (01) అద్దె వాహనం మరియు 801 మె.ట.పైన సామర్ధ్యం గల మండల స్థాయి గోదాముల కొరకు మూడు (03) స్వంత లారీలు మరియు మూడు (03) అద్దె వాహనాలు కలిగి ఉండాలి.అలాగే * * ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యాహ్న బోజన పతక బియ్యాన్ని స్కూల్ పాయింట్‌కు రవాణా చేయుటకు గాను తగిన (ట్రాక్టరు/డి.సి.యం/ ట్రాలీలు) వాహనాలు ఏర్పాటు చేసుకోవాలి. టెండరుదారు ఆర్.సి. బుక్కు, వాహనాల అద్దె ఒప్పందం మరియు నోటరీచే షరతులు, నిబందనలతో తెలిపిన అవసరమైన ప్రమాణ పత్రాలు విధిగా దాఖలు చేయాలి.
4. ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లు గాని రద్దు చేయుటకు తగిన హక్కు సంయుక్త కలెక్టరు గారు కలిగిఉన్నారు. మరియు తుది నిర్ణయమునకు టెండరు దారులు బద్దులైఉండాలి.
5. సదరు నియామకం వైస్‌ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లి., హైదరాబాద్ వారి ఆమోదానికి లోబడి ఉండును.
6. టెండరులో పాల్గోనడానికి మైనర్లు, ఎఫ్.పి.షాప్ డీలర్లు మరియు స్టేజ్-I గుత్తేదారులు అర్హులు కాదు. సంప్రదించవలసిన నం: 7995050719, 8688688812

సం/- **R.V. Karnan.,** IAS

కలెక్టర్ & సంయుక్త కలెక్టర్ మరియు

అధికార రిత్యా కార్యనిర్వహణ అధికారి

తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, మంచిర్యాల

'ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి'

మంచిర్యాల క్రైం: ఛత్రపతి సాహు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3 నుంచి ఎంబీఏ, డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహించే ఫారెస్ట్ ఉద్యోగాల శిక్షణ తరగతులను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని డీఎఫ్ఓ ప్రభాకర్ అన్నారు. బుధవారం స్టడీ సర్కిల్ అధ్యక్షుడు కుడుదల శ్రీనివాస్ ఫారెస్ట్ కార్యాలయంలో శిక్షణ తరగతులకు సంబంధించి గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి సాహు సంపూర్ణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ తరగతులకు మెటీరియల్‌తో పాటు, బస్‌పాస్ సౌకర్యం పేద విద్యార్థుల కోసం అందించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు సెల్. 7075804404కు సంప్రదించాలన్నారు.

బీసీ రుణ నిధులను విడుదల చేయాలని ధర్నా

నస్పూర్: బీసీ రుణాలు విడుదల చేయాలని నస్పూర్ మండలం సీసీసీలోని బీసీ సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయం ఎదుట బుధవారం బీసీ సంక్షేమ సంఘం ధర్నా నిర్వహించింది. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేసింది. ఈసందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ మూడు సంవత్సరాలు గడిచిన కూడా ఫెడరేషన్‌కు నిధులను విడుదల చేయలేదని విమర్శించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడాల సత్యనారాయణ, ఉపాధ్యాక్షుడు పూదరి రాంచందర్ పాల్గొన్నారు.

నేడు ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం

దండేపల్లి: మంచిర్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దండేపల్లి మండలం గూడెం శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో గురువారం దేవాలయ నూతన పాలక మండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం నిర్వహించనునట్లు దేవాలయం అధికారులు వెల్లడించారు.

కొనసాగుతున్న సెర్ప్ ఉద్యోగుల సమ్మె

మంచిర్యాల రూరల్ : మంచిర్యాల జిల్లాలో సెర్ప్‌లో పని చేసే కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు, అకౌంటెంట్‌లు చేస్తున్న సమ్మె బుధవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు మంచిర్యాల పట్టణంలోని డీఆర్‌డీఏ కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఊడ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్‌గౌడ్, ఆనంద్‌బాబు, నరేష్, అశోక్, తిరుమల, లత, పల్లవి, వెంకటేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ రైతు సమన్వయ సమితుల ఏర్పాటు..

లక్సెట్టిపేట: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రామ రైతు సమన్వయ సమితీలను ఆయా గ్రామాలలోని గ్రామ పంచాయితీలలో గ్రామసభల ద్వార ఎంపిక చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించారు. సెప్టంబర్ 1న ఇటిక్యాల, ఊత్కూర్, ఎల్లారం, వెంకట్రావ్‌పేటలో, 4న మోదెల, లక్సెట్టిపేట, దౌడపల్లి, కొత్తూర్, గుల్లకోట, మిట్టపల్లిలో, 5న తిమ్మాపూర్, లింగాపూర్, బలరావ్‌పేట, రంగపేట, పోతపల్లిలో, 6న జెండావెంకటాపూర్, తలమల, చందారం, చల్లంపేట, లక్ష్మీపూర్‌లలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభలలో విధిగా గ్రామ కార్యదర్శులు, ఉద్యానవన విస్తరణ అధికారులు, గ్రామప్రణాళిక అధికారులు హాజర్ కావాలన్నారు.

రుబెల్లా వ్యాధిపై అవగాహన తప్పనిసరి

జన్నారం: రుబెల్లా వ్యాధిపై ప్రతీ ఒక్కరికి అవగాహన తప్పనిసరి అని వైద్య పర్యవేక్షకులు ఆరెల్లి లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండలంలోని కలమడుగు గ్రామంలో గల వివేకానంద పాఠశాలలో రుబెల్లా వ్యాధికి సంబంధించిన వ్యాక్సిన్‌లను పిల్లలకు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంఆర్‌వీ రూపంలో విన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్‌లు అపరంజి, సుశీల, అపరంజి, సుశీలతో పాటు పాఠశాల కరస్పాండెంట్ సతీష్‌గౌడ్, యాసిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న డీజీఎంకు సన్మానం

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలో డీజీఎం పర్సనల్‌గా పని చేస్తూ బదిలీపై వెళ్ళుతున్న జూపాక కిరణ్‌ను బుధవారం అధికారులు, జీఎం కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. అలాగే సుదీర్ఘ కాలంగా కార్యాలయ సూపరింటెండెంట్‌గా పని చేస్తూ పదవీ విరమణ చేసిన వెంకటేశ్వర్లును అధికారులు సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యాలయ సూపరింటెండెంట్ మంచి వ్యక్తిత్వంతో వెంకటేశ్వర్లు విధులు నిర్వహించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నూతన డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, మాజీ డీజీఎం పర్సనల్ బీ జీవీవీఎస్ఎస్‌శర్మ, పీఎం కిరణ్‌కుమార్, ఉదయ్‌మోహన్, తుకారాం, అనిల్‌కుమార్, రాజేశ్వర్‌రావు, టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి రాళ్ళబండి రాజన్న, వెంకటేశ్వర్‌రావు, పీఆర్‌పి సంపత్‌కుమార్, ఇతర అధికారులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

దళిత బస్తీలో మెడికల్ క్యాంపు నిర్వహించాలి

మంచిర్యాల క్రైం: ప్రతి దళిత బస్తీలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి పేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి నాగరాజు అన్నారు. బుధ వారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా పదాధికారులు సమావేశం కాంపెల్లి శశికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీలకు ఇచ్చిన హామీని విస్మరించి కేసీఆర్ గద్దెనెక్కి ఎస్సీలకు ద్రోహం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు

'తాగునీటి సమస్యను పరిష్కరించడంలో విఫలం'



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి

మంచిర్యాల క్రైం: పట్టణంలో తాగునీటి సమస్యను పరిష్కరించడంలో మంచిర్యాల మున్సిపాలిటీ పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి ఆరోపించారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో పట్టణ శక్తి కేంద్ర ఇన్‌చార్జిల సమావేశం పూసాల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులుగా రాంనగర్, ఎన్టీఆర్ నగర్‌లో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ పాలకవర్గం పట్టించు కున్న పాపాన పోలేదన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే, వైస్ చైర్మన్ , చైర్‌పర్సన్ భూ ఆక్రమణలకు పాల్పడు తున్నారని ఆరోపించారు. ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. భూకబ్జాలపై ఉన్న శ్రద్ధ మంచిర్యాల తాగునీటి సరఫరా, పరిశుభ్రతపై లేదని విమర్శించారు. తాగునీటి సమస్య, పారిశుధ్యంపై చలో మున్సిపాలిటీ కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గోనె శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్నార్ సిసోడియా, పెద్దపల్లి పురుషోత్తం, ఎనగందుల కృష్ణమూర్తి, ఆకుల అశోక్‌వర్ధన్ , పలువురు నాయకులు పాల్గొన్నారు.

'మహాధర్నాను విజయవంతం చేయాలి'

శ్రీరాంపూర్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని బౌడుప్పల్ ఎగ్జిబీషన్ గ్రౌండ్‌లో తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం శ్రీరాంపూర్‌లో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉపాధ్యాయ జిల్లా గౌరవ అధ్యక్షుడు రమణారావు, ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రవీందర్, వెంకటాద్రి పాల్గొన్నారు.

జన్నారం: జిల్లా కేంద్రంలో చేపట్టే ధర్నా దీక్షకు ప్రతీ ఉపాధ్యాయ ఉద్యోగులు తరలి రావాలని సీపీఎస్‌ఈఏ జిల్లా నాయకులు సత్యనారాయణ అన్నారు.

దండేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు కొత్తగా అమలు చేస్తున్న కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) విధానలను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను ప్రభుత్వం పునరుద్దరించాలని టియుటిఎఫ్ మండల అధ్యక్షులు భూక్యా రూప్లానాయక్ డిమాండ్ చేశారు. దండేపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ లోప భూయిష్టంగా ఉన్న సిపిఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు మంచాల రాజలింగు, లావుడ్య అనిల్, తదితరులు ఉన్నారు.

'ప్రజాదరణను చూసి ఓర్వలేకే ప్రేంసాగర్‌రావుపై ఆరోపణలు'



దండేపల్లిలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

దండేపల్లి: మంచిర్యాల నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావుకు రోజురోజుకు పెరుగుతున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వ లేకనే టీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం త్రిమూర్తి అన్నారు. దండేపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావుపై టిఆర్‌ఎస్ నాయకులు చేసిన ఆరోపణలను దమ్ముంటే రుజువు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే దివాకర్‌రావు తండ్రి లక్ష్మణ్‌రావు పేరుతో ఆక్రమ భూములపై తక్షమే న్యాయ విచారణ చేయాలని ప్రేంసాగర్‌రావు అనడంతో ఎమ్మెల్యే భయపడి వారి అనుచరులతో మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావుపై అబాండాలు వేయించడం ఎంత వరకు సమంజసమన్నారు. నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఆధారాలతో నిరూపించాలన్నారు.

ఇప్పటికైనా ఆక్రమణ భూములపై ప్రభుత్వం స్పందించి విచారణ చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, కృష్ణ, కాంతయ్య, మల్లేష్, ఉదయ్, సంతోష్, వెంకటేష్, వేణు, బుచ్చన్న, గంగాధర్, రాకేష్, తదితరులు ఉన్నారు.

ఘనంగా మ్యాథ్స్ క్లబ్ వేడుకలు

మంచిర్యాల క్రైం: ప్రతీ విద్యార్థి మ్యాథ్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని జిల్లా విద్యాధికారి రవికాంత్‌రావు అన్నారు. మంచిర్యాల శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన మ్యాథ్స్ క్లబ్ వేడుకల్లో భాగంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రతీ విద్యార్థి మ్యాథ్స్ అంటే భయం వీడి మక్కువ పెంచుకున్నట్లయితే మ్యాథ్స్ సులభమవుతుందన్నారు. గణితంలో ప్రాథమిక సూత్రాలను అవగాహన చేసుకొని గణితంలో నిష్ణాతులు కావాలన్నారు. విద్యార్థులు ప్రాథమిక తరగతుల్లో బేసిక్స్ నేర్చుకోవడం ద్వారా గణితంలో సులభంగా సాధన చేయవచ్చన్నారు. విద్యార్థులు మ్యాథ్స్‌కు సంబంధించిన కృత్యాలు ఎంతో అలరించాయి. అనంతరం మ్యాథ్స్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దాసరి శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ జోబిన్, డీన్ సురేష్, డీజీఎం జయలక్ష్మి, ఏజీఎం సదాశివరెడ్డి, పీఈటీలు రాజేందర్, విలాస్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక శోభాయాత్ర

లక్సెట్టిపేట: లక్సెట్టిపేట పట్టణంలోని భగవతీ, వైష్ణవీ డిగ్రీ కళాశాలలోని వినాయక విగ్రహాలను బుధవారం శోభాయాత్రను నిర్వహించారు. ఆయా కళాశాలల నుండి నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఊరేగింపుగా బయలుదేరి లక్సెట్టిపేట గోదావరి వరకు చేరుకుని నదిలో వినాయకులను నిమజ్జనం చేశారు. అదే విధంగా పట్టణంలోని వడ్డెంగి వాడ, గోదావరిరోడ్డు, మహాలక్ష్మీవాడలో గల వినాయకుల మండపాల ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి 108రకాల నైవేద్యాలను సమర్పించారు.

సింగరేణి కార్యాలయాల గోడలపై ఎన్నికల ప్రచారం నిషేధం

శ్రీరాంపూర్: సింగరేణి గుర్తింపు ఎన్నికల దృష్ట్యా శ్రీరాంపూర్ ఏరియాలోని గనులు, విభాగాలు, వివిధ కాలనీల్లో గోడలపై ఎన్నికల ప్రచారం కోసం ఎలాంటి రాతలు రాయకుండా నిషేధించడం జరిగిందని శ్రీరాంపూర్ ఇన్‌చార్జీ జీఎం సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు.

ఎన్నికల ప్రచారం కోసం సంస్థకు సంబంధించిన నివాస గృహాలు, కార్యాలయాలు, ఉద్యానవనాలు, కమ్యూనిటిహాళ్ళ గోడలపై ప్రచారం కోసం కార్మిక సంఘాల నాయకులు ప్రచారాల రాతలు రాయవద్దన్నారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు

మంచిర్యాల రూరల్: హాజీపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లోని గణేష్ మండపాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేంపల్లిలోని గణేష్ మండపంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో సర్పంచ్ డేగ బాపు, గణేష్ మండలి సభ్యులు పాల్గొన్నారు. ముల్కల్లలోని శివ గణేష్ భక్త మండలి ఆధ్వర్యంలో 45 మందికి చీరలను పంపిణీ చేశారు. దొనబండ, రాపల్లి, హాజీపూర్, ముల్కల్ల, పెద్దంపేటలలో గణేష్ మండపాలను నవరాత్రుల సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించారు.

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని పలు వాడల్లో వినాయకుక్కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు, దాతల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భజనలు, భక్తి పాటలతో కార్మికవాడలు హోరెత్తుతున్నాయి.

దండేపల్లి: దండేపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో



వేంపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు

విఘ్నేశ్వరుడికి ప్రత్యేక నైవేద్యాలతో భక్తులు పూజించడంతో వినాయక మండపాల వద్ద భక్తుల సందడి నెలకొంది.

'కార్మిక హక్కులను సాధించింది టీబీజీకేఎస్సే'

రామకృష్ణాపూర్: సింగరేణిలో కార్మికుల వారి హక్కులను సాధించిన ఘనత టీబీజీకేఎస్‌దేనని మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ అన్నారు. బుధవారం ఏరియాలోని రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్రమంగా 40వేల మంది కార్మికులను గోల్డెన్ షేక్ హ్యాండ్ పేరుతో ఇళ్లకు పంపిన ఘనత జాతీయ సంఘాలది కాదా అని ప్రశ్నించారు. సింగరేణిలో కార్మిక సంఘంగా టీబీజీకేఎస్ అధికారంలోకి రావడంతో 10వేలకు పైగా ఉద్యోగాలను ఇప్పించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి పిట్ కార్యదర్శి ముద్దసాని కృష్ణ, సీఎస్పీ పిట్ కార్యదర్శి జె. శ్రీనివాసు, నాయకులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

● పలు ఉద్యోగ సంఘాల నాయకుల ర్యాలీ
● 1న కలెక్టర్ కార్యాలయాల ముట్టడికి పిలుపు

చెన్నూర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానాన్ని బేషరతుగా రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ దిలీప్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల హక్కులను కాలరాస్తుందని వారు వాపోయారు. సీపీఎస్ విధానాన్ని ప్రవేశ పెట్టడం మూలంగా ఉద్యోగులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా సీపీఎస్ విధానాన్ని రద్దు చేయనట్లయితే తమ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ఆ సంఘం నాయకులు బండ రమేష్, మల్లయ్య, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు సాదిక్‌అలీ, శ్రీనివాస్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఉద్యోగ సంఘ నాయకులు

కోటపల్లిలో...

కోటపల్లి: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 1న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో మండల ఉపాధ్యాయులంతా పాల్గొనాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంజన్ కుమార్, కుమారస్వామిలు కోరారు. కొత్త పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు తీరని నష్టం కలుగుతుందన్నారు. కొత్త పెన్షన్ విధానం అమలులోకి వచ్చిన సెప్టెంబర్ 1న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఇందుకోసం ఉపాధ్యాయులంతా సామూహిక సెలవులు తీసుకొని ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

జైపూర్: మండల పరిధి ఇందారం జిల్లా పరిషత్ పాఠశాల ద్వారా ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 విద్యా సంవత్సరంలో సార్వత్రిక విద్యా పీఠం ద్వారా ఓపెన్ స్కూల్ 10వ తరగతిలో చేరేవారు 14 సంవత్సరాల వయస్సు కలిగివుండాలి. అదేవిధంగా ఇంటర్మీడియట్‌లో చేరగోరువారు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని సూచించారు. అడ్మిషన్ కోసం సెప్టెంబర్ 4వివరి గడువుగా, అపరాధ రుసుముతో సెప్టెంబర్ 14 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 10వ తరగతికి అపరాధ రుసుము రూ.100 ఇంటర్మీడియట్ రూ. 200 చొప్పున చెల్లించాల్సి వుంటుందని పేర్కొన్నారు. వివరాల కోసం నేరుగా పాఠశాలను సందర్శించాలని లేదా 9848418559 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

'తలసేమియా వ్యాధిగ్రస్తులకు గది కేటాయించాలి'

మందమర్రి రూరల్: మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం గది కేటాయించాలని తలసేమి యా జిల్లా కోఆర్డినేటర్ కాసర్ల శ్రీనివాస్ కోరారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అప్పటి కలెక్టర్ వెంకటేశ్వర్లు బ్లడ్ బ్యాంక్ కోసం ప్రత్యేక గది కేటాయించారని, ప్రస్తుతం ఆ గదిని ఇతర పేషెంట్‌కు కేటాయించడంతో తలసేమియా వ్యాధిగ్రస్తులు ఇబ్బందులు పడు తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం గది కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రేపు గ్రామసభలు

మందమర్రి రూరల్: రైతు సమన్వయ సంఘాల ఏర్పాటు కోసం మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో రేపటి నుంచి గ్రామసభలు నిర్వహిస్తామని ఏవో సుజాత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1న అందుగులపేట, పొన్నారంలో 4న అమరవాది, మామిడిగట్టులో, 5న క్యాతన్‌పల్లి, లేముర్, 6న సారంగపల్లి, తిమ్మాపూర్ గ్రామ పంచాయతీలలో ఉదయం 8గంటలకు నుంచి 10గంటల వరకు గ్రామసభలు ఉంటాయని తెలిపారు. ఈ గ్రామసభలకు మండల తహసీల్దార్ ఇందియాజ్ అహ్మద్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌లు హాజరవుతారని తెలిపారు.

అందుబాటులో టార్పాలిన్ కవర్లు

చెన్నూర్: మండల రైతులకు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారి ప్రేంకుమార్ తెలిపారు. మండల రైతులకు280 టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. 50 శాతం సబ్సిడీతో రూ. 1250తో ఒక్క కవరు పొందవచ్చన్నారు. అవసరమున్న రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్సు కాపీలతో తమ కార్యాలయంలో సంప్రదించాలనిఆయన కోరారు.

ఆర్కేపీ పేయింటర్స్ కార్యవర్గం ఎన్నిక

రామకృష్ణాపూర్: పట్టణంలోని బిల్డర్స్ పేయింటర్స్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా బత్తుల మీనయ్య, ఉపాధ్యక్షుడిగా కలవల రాజేందర్, కార్యదర్శిగా గజ్జల వేంకటేశ్వర్లు, సహాయకార్యదర్శిగా బత్తిని శ్రీని వాస్, తాళ్లపెల్లి కుమార స్వామి, క్యాషియర్ గోరింటాల వెంకటస్వామి, ఆర్గనైజర్లుగా ఎల్లు చంద్రయ్య, కల్లెం గంగాధర్, ఎండీ. అబ్బల్, ఆకుల సంపత్, సభ్యులుగా ఆవుల శ్రీనివాసు, గండి రాజే శం, అసం లింగయ్య, చిప్పకుర్తి స్వామి, కర్రెవుల సాగర్, ఏంజాల సదానందంలతో పాటు 70 మంది ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను విమర్శిస్తే సహించేది లేదు

● టీఆర్ఎస్ నాయకులు

చెన్నూర్: టీడీపీ, బీజేపీ నాయకులు చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్, ఎంపీ బాల్క సుమన్‌లని విమర్శిస్తే సహించేది లేదని టీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు గంగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయిని సతీష్ రాజ్‌లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో తమ ఉనికిని చాటుకునేందుకు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. చెన్నూర్ కుమ్మరికుంట 916 సర్వే నెంబర్‌లో నిర్మిస్తున్న కట్టడాల్లో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. నిర్మాణదారులకు తమ పార్టీతో సంబంధం లేదన్నారు. భూయజమానులకు అన్ని అనుమతి పత్రాలు ఉంటేనే గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంలో ఎవరూ తప్పు చేయలేదన్నారు. నిభందనల ప్రకారం అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. కాని బీజేపీ, టీడీపీ నాయకులు పని గట్టుకొని అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో మాజీ ఎంపీపీ మల్లెల దామోదర్‌రెడ్డి, నాయకులు రత్న సమ్మిరెడ్డి, శంకర్, మల్లేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

నేడు బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ

మందమర్రి రూరల్: ఇళ్ల పట్టాల కోసం బీజేపీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించే ర్యాలీలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు నరేష్ పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా మందమర్రి పట్టణంలో ఇళ్లు నిర్మించుకొని స్థిర నివాసం ఏర్పరచుకొని నివసిస్తున్న వారికి ఇళ్ల పట్టాలు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారని తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో ఇళ్లకు పట్టాలు అందజేయాలని ప్రభుత్వ భూములు కాపాడాలని కోరుతూ గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించనున్నామని, అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. నేడు ఉదయం 10గంటలకు ఇళ్ల పట్టాలకోసం నిరీక్షించేవారు అంబేద్కర్ విగ్రహం వద్దకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీవీ దీక్షిత్, రమేష్, రొడ్డ మోహన్, దుర్గరాజ్, రమేష్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాస్తవ లాభాలు ప్రకటించకుంటే ఆందోళనలు తప్పవు

● సింగరేణి సంస్థపై రాజకీయ జోక్యం అవసరం లేదు
● టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెన్వాల్ సంజయ్

రామకృష్ణాపూర్: సింగరేణి సంస్థపై రాజకీయ జోక్యం చేస్తు రాష్ట్ర ప్రభుత్వం సంస్థను నాశనం చేస్తుందని, వాస్తవ లాభాల ప్రకటనపై విచారణ జరిపించాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెన్వాల్ సంజయ్ అన్నారు. బుధవారం రామకృష్ణాపూర్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 2015-2016 సంవత్సరానికి కార్మికులంతా శ్రమించి సంస్థకు 60 మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించి లాభాల వాటాను రూ 1063కోట్లు పొందారని ప్రస్తుతం 2016-17 సంవత్సరానికి 63 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తే ఎంత లాభాలు వాస్తాయని ప్రశ్నించారు. కేవలం సంస్థలో కార్మికులు శ్రమించి సాధించిన లాభాలను మొక్కుబడిగా 395 కోట్ల లాభాలుగా ప్రకటించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరిట నిధులను మళ్లించిందని వేంటనే విచారణ జరిపించి వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు అందించకపోతే తమ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనను చేపట్టేందుకు సిద్ధమని హెచ్చరించారు. అంతేకాకుండా గత ఆర్థిక సంవత్సరం కేంద్ర ప్రభుత్వం బొగ్గు రేటును పెంచడంతో ఎస్‌టీపీపీ ప్రాజెక్టు ప్రారంభించడం వలన వచ్చిన రూ.200 కోట్లు కూడా లాభాలలో కలపలేద న్నారు. సింగరేణి నిధుల విషయంలో వాస్తవ కోణాలపై పోరాటం చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో టిడిపి మండల పార్టీ నాయకులు గోపు రాజం, నాయకులు లక్ష్మీ నర్సయ్య, టి. వెంకటేష్, రామిడి శేఖర్, గంగుల ప్రతాప్, వాసాల సాగర్, సంగెం రవి, ఈదులపురం సురేష్, ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెన్వాల్ సంజయ్ కుమార్

వారసత్వ ఉద్యోగాన్ని అమలు చేయాలి

● టీడీపీ చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుర్గం నరేష్

మందమర్రి: సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలను అమలు చేయాలని కోరుతూ కార్మిక బిడ్డల సంఘం ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి పాఠశాల మైదానం ఎదురుగా బుధవారం నిరవదిక రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్ష శిబిరాన్ని టీడీపీతో పాటు ఏఐటీయూసీ, వైఎస్ఆర్‌సీపీ ఆయా పార్టీల నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుర్గం నరేష్ మాట్లాడుతూ వీరికి ప్రభుత్వ హయాంలోనే సింగరేణిసంస్థ కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. సంస్థ బిఐఎఫ్ఆర్‌లోకి వెళితే అప్పటి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ప్రత్యేక మానిటోరియం ఇప్పించి సింగరేణి పరిరక్షణకు కృషి చేసింది తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. వారసత్వ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పిన టీఆర్ఎస్ అధినేత అధికారంలోకి వచ్చిన తరువాత వారిని విస్మరించడం దారుణమన్నారు. కార్మిక బిడ్డల సంఘం చేస్తున్నదని న్యాయపోరాటమని ఈ పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. కేసీఆర్ ఓపెన్‌కాస్టులకు అనుమతివ్వడం దారుణమన్నారు. సింగరేణి కార్మికుల మనోభావాలను కూడ దెబ్బతీస్తున్నారని వీఆర్ఎస్ అమలు చేస్తామని ఇంత వరకు అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఓపెన్‌కాస్టుకు వ్యతిరేకంగా వీఆర్ఎస్ సాధన కోసం ఉద్యమాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు వొడ్నాల సతీష్, ఏఐటీయూసీ నాయకులు ఆర్. వెంకన్న, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, ఎండీ పాషా, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

విలేకరుల ఫోన్ నంబర్లు

బెల్లంపల్లి	9985402901	కాసిపేట	9550355123
బెల్లంపల్లి టౌన్	9949253601	కన్నెపల్లి	9951914139
బెల్లంపల్లి రూరల్	9703238567	నెన్నెల	9908152456
తాండూర్	8125895922	వేమనపల్లి	9603485580
భీమిని	9441139527		

స్వచ్ఛ బెల్లంపల్లి కార్యక్రమాన్ని బహిష్కరించిన జర్నలిస్టులు

బెల్లంపల్లి టౌన్: బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ లో నిర్వహించిన స్వచ్ఛ బెల్లంపల్లి అసెంబ్లీ నియోజక వర్గస్థాయి సమావేశాన్ని జర్నలిస్టులు బహిష్కరించారు. బుధవారం జరుగుతున్న సమావేశానికి చేరుకున్న జర్నలిస్టులు తమకు సమాచారం ఇవ్వలేదని నిరసన వ్యక్తం చేస్తూ సమావేశం నుంచి వెళ్లిపోయారు. ఈ విషయమై బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సమాచారలోపం జరగకుండా చూస్తామని పేర్కొన్నప్పటికీ జర్నలిస్టులు నిరసన విరమించలేదు. జిల్లా కలెక్టర్ ఈ విషయమై సమాధానం చెప్పాలని కోరినప్పటికీ కలెక్టర్ తమకేం తెలియదని పేర్కొన్నారని వారు తెలిపారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఆందోళన

బెల్లంపల్లి టౌన్: సీపీఎస్ విధానానికి నిరసనగా బెల్లంపల్లి పట్టణంలో బుధవారం టీఎన్ జీఓస్ నాయకులు, ఉపాధ్యాయులు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది మోటల్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అమలు పరుస్తున్న నూతన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని తాగునీటి పారుదల శాఖ ఎస్సీ కార్యాలయం నుంచి ప్రారంభం అయిన ర్యాలీ రైల్వేస్టేషన్ మీదుగా పద్మశాలి భవనం వరకు కొనసాగింది. ఇక్కడ జరుగుతున్న సమావేశంలో జిల్లా కలెక్టర్ కర్ణన్ పాల్గొనగా అక్కడికి చేరుకున్న ఉద్యోగులు పాత పెన్షన్ విధానం రద్దు చేసేలా ప్రభుత్వానికి నివేదించాలని కలెక్టర్‌కు కోరారు. ఈ సందర్భంగా పత పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని పది నిమిషాల పాటు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి తాగునీటి పారుదల శాఖ సర్కిల్ కార్యాలయ సిబ్బంది, టీఎన్ జీఓస్, రెవెన్యూ, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిషన్‌భగీరథ పనుల పరిశీలన

తాండూర్: తాండూర్ మండలంలోని బోయపల్లి గ్రామంలో జరుగుతున్న మిషన్ భగీరథ పైపులైన్ పనులను తహశీల్దార్ రామచంద్రయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు చేస్తున్న ఇంజనీర్లకు పలు సలహాలు సూచనలు చేశారు. మంచినీటి పైపులైన్లు, టెలిఫోన్ కేబుళ్లకు ఎలాంటి నష్టం చేకూర్చకుండా చూడాలని వారికి సూచించారు.

ఆర్డీవో కార్యాలయం ఎదుట బీజేపీ ధర్నా

బెల్లంపల్లి టౌన్: నెన్నెల గ్రామ శివారులో సాగు పంటను అటవీ శాఖ అధికారులు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం బెల్లంపల్లి పట్టణంలో బీజేపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చిప్ప మనోహర్ మాట్లాడుతూ నెన్నెల మండలానికి చెందిన మహిళ సర్వే నెంబర్ 675/111లోని నాలుగు ఎకరాల 30గుంటల భూమిని సాగు చేసుకుంటుండగా అటవీ శాఖ అధికారులు పంటను ధ్వంసం చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. 32 సంవత్సలుగా ఈ భూమిని సాగు చేసుకుంటుండగా పట్టా, పాస్‌పుస్తకాలు ఉన్నప్పటికీ ఆ భూమి అటవీ శాఖదని పేర్కొంటూ పంటను ధ్వంసం చేయడం సరైందికాదన్నారు. అంతేకాకుండా మండలంలో పేదలు ఇతర ప్రాంతాల్లో సాగు చేసుకుంటున్న భూములపై అటవీ శాఖ అధికారుల పెత్తనం నిలిపివేయాలన్నారు. లేని ఎడల జేజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం బెల్లంపల్లి ఆర్డీవో జీ వీరన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి దూది ప్రకాష్, జిల్లా నాయకుడు సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

ఎస్సీ కార్పొరేషన్ రుణాల అవకతవకలపై విచారణ జరిపించాలి

● తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి సబ్బని రాజనర్సు

బెల్లంపల్లి టౌన్: ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, ఈ విషయమై విజిలెన్సు విచారణ జరిపించేలా చూడాలని కోరుతూ బుధవారం మంచిర్యాల డీసీపీ జాన్ వెస్లీకి వినతి పత్రం అందజేసినట్లు తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి సబ్బని రాజనర్సు పట్టణ అధ్యక్షుడు కాసర్ల యాదగిరి తెలిపారు. రుణాలు ఇప్పిస్తామని అనేక మంది దళారులు నిరుద్యోగుల వద్ద డబ్బులు దండుకుంటున్నారని వారు తెలిపారు. అంతేకాకుండా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయానికి సంబంధించి కొందరు సిబ్బంది దళారులతో కుమ్మక్కై నిరుద్యోగులకు అర్హులైన వారికి తీరని అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇందుకు స్పందించి డీసీపీ ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాలమహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు ఎరుకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



డీసీపీ జాన్ వెస్లీకి వినతి పత్రం అందజేస్తున్న తెలంగాణ మాలమహానాడు నాయకులు

బీసీలు రాజ్యాధికారం దిశగా ఎదగాలి

● ఓబీసీ చైర్మన్ ప్రభాకర్ యాదవ్



కమిటీ పత్రాలను అందజేస్తున్న ఓబీసీ చైర్మన్ ప్రభాకర్

కాసిపేట: ఓబీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని ఓబీసీ చైర్మన్ ప్రభాకర్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఓబీసీ కమిటీ సమావేశానికి అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. జనాభాలో ఓబీసీలు అత్యధిక శాతం ఉన్నప్పటికీ అన్ని రంగాల్లో వెనుకబడి ఉంటున్నారన్నారు. ఓబీసీలు రాజ్యాధికారం దిశగా ఉద్యమాలు చేసినప్పుడు మాత్రమే అన్ని రంగాల్లో ముందుటారన్నారు. అందు కోసం బీసీలకు కాంగ్రెస్ హయాంలోనే న్యాయం జరిగిందని తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా ఓబీసీలు కృషి చేయాలన్నారు. అందుకు కాంగ్రెస్ పార్టీని గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అనంతరం కాసిపేట మండల కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఓబీసీ మండల అధ్యక్షుడిగా మల్లేష్, ప్రధాన కార్యధర్శిగా అల్లంల రాజు, ఉపాధ్యక్షుడిగా తిరుపతికి ఎన్నిక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రమౌళి, బెల్లంపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంథెన నాయకులు, కొమురయ్య, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరగౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

తాండూర్: టిఆర్ఎస్ నేత, మాజీ జెడ్పీ ఛైర్‌పర్సన్ తాళ్లపల్లి పురుషోత్తంగౌడ్ సోదరుడు వెంకటేశ్వర్‌గౌడ్ మూడు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయం విదితమే. దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి బుధవారం తాండూర్ మండలంలోని మృతుడి ఇంటికి వచ్చి వారి కుటుంబీకులను పరామర్శించారు. మృతుడికి కొడుకును మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకటేశ్వర్‌గౌడ్ ఆత్మ శాంతించాలని సంతాపం తెలిపారు. ఆయన వెంట ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, పీఎసిఎస్ ఛైర్మన్ గట్టు మురధర్‌రావు, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎస్.మహేందర్‌రావు, ఎంపీటీపీ సిరంగి శంకర్, సిఐ జనార్దన్‌రెడ్డి, కుటుంబీకులు సాగర్‌గౌడ్, దిలీప్‌గౌడ్, శంకర్‌గౌడ్, తదితరులు ఉన్నారు.



వెంకటేశ్వర్‌గౌడ్ కొడుకుతో మాట్లాడుతున్న మంత్రి ఐ కె రెడ్డి

వినాయక మండపాల్లో అన్నదానం

బెల్లంపల్లి టౌన్: పట్టణంలోని హనుబాన్ బస్తీలో గల శ్రీబాల వినాయక మండపంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చెర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, జ్యోతి దంపతులు ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక మంది భక్తులతో పాటు గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల వినాయక సమితి నాయకులు నర్సింగ్, రామకృష్ణ, మొండి, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

కాల్‌టెక్స్‌లో...

పట్టణంలోని కాల్‌టెక్స్ హౌజింగ్‌బోర్డు కాలనీలోని శ్రీవరసిద్ది వినాయక మండపంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ వినాయకుని తరహాలో ఈ వినాయక మండపంలో శివలింగాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వరసిద్ది వినాయక మండపం ప్రతినిధులు స్వామి, ఆసం ఏడుకొండలు, పెద్దఎత్తున భక్తులు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



బాల వినాయక మండపంలో నిర్వహిస్తున్న అన్నదానం

ఐసీఏఐ కోర్సులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి

కన్నెపల్లి: ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ ఎన్ కౌంట్స్‌టెన్స్ ఆఫ్ ఇండియా కోర్సులో కన్నెపల్లి మండల పరిధిలోని నాయికిన్ పేట గ్రామానికి చెందిన బలుమూరి బాస్కర్‌రావు గీతల కుమార్తె స్నేహ ఉన్నత చదువుల నిమిత్తం విజయవాడలోని మెడ్రాస్ అకాడమి, ఐసీఏఐ కోర్సులో కోచింగ్ తీసుకుంటూ ఆల్ ఇండియా లెవల్ పరిక్షల్లో అర్హత పొందినట్లు కుటుంబీకులు తెలిపారు. తాజాగా వెలుబడిన ఐసీఏఐలో ఉత్తీర్ణత సాధించడం పట్ల పలువురు స్నేహకు అభినంధనలు తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే చదువులో ఉన్నత స్థాయిని అవరోధించాలని స్నేహ దీమ వ్యక్తం చేశారు.

1 నుంచి రైతు సమన్వయ సమితి గ్రామ సభలు

భీమిని: భీమిని, కన్నెపల్లి మండలాల్లో సెప్టెంబర్ 1 నుంచి 6 వరకు రైతు సమన్వయ సమితి గ్రామసభలు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలను నిర్వహిస్తామన్నారు. దీనిలో ఆయా మండలాల్లో ప్రతీ గ్రామం నుంచి 15 మంది సమితీ గ్రూపులను ఎంపిక చేస్తామన్నారు. ఈ గ్రామ సభల్లో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు, గ్రామ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది పాల్గొంటారన్నారు. సమితీ గ్రూపుల్లో 10 మంది పురుషులను, 5 గురు స్త్రీలను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ గ్రామ సభల్లో మండలంలోని ప్రజలందరూ పాల్గొనాలని సూచించారు.

ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ సహకారం గొప్పది

● డీసీపీ జాన్ వెస్లీ

బెల్లంపల్లి టౌన్: బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తీకి చెందిన నక్కపట్ల పుష్ప అనే పేద మహిళకు ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ సహకారంతో రూ. 1,16,000 ఖర్చుతో ఇంటిని నిర్మించి ఇచ్చారు. ఈ ఇంటిని బుధవారం మంచిర్యాల డీసీపీ జాన్ వెస్లీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫేస్‌బుక్‌లో ఫ్రెండ్స్‌గా ఏర్పడి ఓ పేద మహిళకు కన్నాల బస్తీకి చెందిన బెల్లంపల్లి పట్టణంలోని మై హార్ట్‌బీట్ స్వచ్ఛంద సేవా సంస్థకు చెందిన వ్యవస్థాపకులు జాగాటి సుధర్శన్, జాగాటి కల్పన దంపతులు ముందుకు వచ్చి జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన రమేష్‌కు సమాచారం అందించారు. దీంతో ఫేస్‌బుక్ స్నేహితులు ఒక్కటై పేద మహిళకు ఇల్లు నిర్మించి ఇవ్వడం అభినందనీయమన్నారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు : 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రైతు సంక్షేమమే సర్కారు ధ్యేయం

● సెప్టెంబర్ 9లోగా సమన్వయసమితుల ఏర్పాటు ● డిసెంబర్ 31లోగా ఇంటింటికీ తాగునీరు ● మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



వేంపల్లిలో మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

మంచిర్యాల రూరల్: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర దేవాదాయ, గృహ నిర్మాణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం హాజీపూర్ మండలంలోని వేంపల్లి పద్మావతి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రైతు కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 31 డిసెంబర్‌లోగా మిషన్ భగీరథ పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీలోపు రెవెన్యూ గ్రామాల్లో రైతు సమన్వయ సమితిల ఏర్పాటు జరుగుతుందన్నారు. రైతు సమన్వయ సమితిలో గ్రామంలోని రైతులకు ప్రాధాన్యత ఉంటుందని, 15 మంది సభ్యుల్లో మహిళలు సైతం సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. ప్రతీ సంవత్సరం బడ్జెట్‌లో రూ.5 వందల కోట్లు ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు. బ్యాంకర్ల ద్వారా 5 వేల కోట్ల రుణం తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,75,000 మంది రైతు సమన్వయ సమితిలో సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి రైతుల సమన్వయ సమితుల ఎంపిక జరుగుతుందని వివరించారు. ఈ నెల 31వ తేదీ హైదరాబాద్‌లో ప్రత్యేక అవగాహన సదస్సు ఉంటుందని పేర్కొన్నారు. సమితి సభ్యుల్లో 1/3 వంతు మహిళా రైతులు సభ్యులుగా ఉంటారన్నారు.

అనంతరం విప్ నల్లాల ఓదెలు మాట్లాడుతూ బంగారు తెలంగాణ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. రెవెన్యూ గ్రామాల వారీగా రైతు సమన్వయ సమితీలను ఏర్పాటు చేయడం ద్వారా వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ మాట్లాడుతూ మిషన్ భగీరథపై జిల్లా మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, ఎమ్మెల్సీ పురాణం సతీష్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కోఆర్డినేటర్ అత్తి సరోజ, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, టీఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ సర్వేను సెప్టెంబర్ 9లోగా పూర్తి చేయాలి

మంచిర్యాల క్రైం: వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల సమన్వయంతో సెప్టెంబర్ 9లోగా సమగ్ర భూ సేకరణ సరేను పూర్తి చేయాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో వ్యవసాయ శాఖ అధికారులు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బాల్కసుమన్, విప్ నల్లాల ఓదెలు, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఎకరాకు వ్యవసాయదారునికి ప్రభుత్వం సుమారు రూ. 8 వేలు చెల్లించే విధంగా రాబోవు కాలంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ ప్రియాంక, ఆర్డీఓ శ్యామలాదేవి, డీసీపీ, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు

బెల్లంపల్లి టౌన్: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని నివాస గృహాలు లేని నిరుపేదల సౌలభ్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వ డబుల్‌బెడ్‌రూం ఇడ్లను నిర్మిస్తుందని రాష్ట్ర దేవాదాయ, గృహ నిర్మాణ శాఖల మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల గ్రామ శివారులో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ ఈఈ దశరథ్, డీఈ బాహుసింగ్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట బెల్లంపల్లి ఎంపీపీ పొట్లపల్లి సుబాష్‌రావు, తాండూర్ ఎంపీపీ మాసాడి శ్రీదేవి, పెద్దబూద సర్పంచX నగేష్ ఉన్నారు.

స్వచ్ఛ నియోజకవర్గ సదస్సుకు మంత్రి బుధవారం హాజరై మాట్లాడారు. గ్రామాల్లో బహిరంగ మల, మూత్ర విసర్జన చేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణX , ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఎంపీపీలు సుబాష్‌రావు, మాసాడి శ్రీదేవి పాల్గొన్నారు.

గిరిజన వసతి గృహాల తనిఖీ

లక్షెట్టిపేట: లక్షెట్టిపేట పట్టణంలోని గిరిజన బాలుర, బాలికల వసతి గృహాలలో బుధవారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి గంగారాం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలలో వున్న రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూను అమలు చేస్తున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదే విదంగా 10వ తరగతి విద్యార్థులను ఇప్పటి నుండే పరీక్షలకు సిద్ధం అయ్యేల చదివించాన్నారు.

ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు కావల్సిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే విద్యార్థులు తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహం సిబ్బంది శ్రీనివాస్, రవీందర్, లక్ష్మీకుమారీ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి'

చెన్నూర్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖాధికారి రవికాంత్‌రావు కోరారు. బుధవారం ఆయన చెన్నూర్ పర్యటనకు వచ్చిన సందర్భంగా మండలంలోని కిష్టంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన తీరును పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని పెట్టాలని సంభందిత సిబ్బందికి సూచించారు. అనంతరం తరగతి గదులలోకి విద్యార్థులతో ముచ్చటించి ప్రశ్నలు సంధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలని పాఠశాల హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. అలాగే మంచి ఫలితాలకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట మండల విద్యాధికారి రాధాక్రిష్ణమూర్థి ఉన్నారు.

పట్టణంలోని కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో నెల కొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా విద్యాశాఖాధికారి రవికాంత్‌రావు అన్నారు. బుధవారం ఆయన కస్తూరిభా పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నెల కొన్న సమస్యల పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో బోరు చెడి పోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు డీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. మరుగుదొడ్లు నిర్వహణ లోపం మూలంగా కంపు కొడుతున్నాయని డీఈవోకు వివరించారు. మరుగుదొడ్ల నిర్వహణ కోసం కాంటాక్ట్ పద్దతిలో ఒకరిని నియమించు కోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో ఇంగ్లీషు, బయో సైన్సు భోదించే ఉపాధ్యాయులు లేకపోవడం మూలంగా ఆ సబ్జెక్టులు నష్ట పోతున్నామని విద్యార్థులు వివరించారు. వెంటనే స్పందించిన డీఈఓ ఆ ఇద్దరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై ఏర్పాటు చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అలాగే పాఠశాలలో తక్షణమే బోరు బావి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఆయన పేరొన్నారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి రాధాక్రిష్ణమూర్థి, ఆర్‌వీఎం ఎఈ రాజేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

'ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వం'

దండేపల్లి: ఎన్నికల హామీలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కాల్ల మల్లారెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గోనె శ్యాంసుందర్‌రావు ఆరోపించారు. దండేపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మూడేళ్ల నుంచి ప్రజలను గారడి మాటలతో మభ్య పెడుతూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. పేదలందరికి డబుల్ బెడ్ రూం ఇళ్లు, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత నిర్బంధ విద్య, దళితులకు మూడెకరాల భూమి లాంటి హామీలను తుంగలో తొక్కిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వరాష్ట్రం ఏర్పడి మూడేళ్లు గడిచినా తెలంగాణ విమోచన



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి

దినాన్ని ఎందుకు అధికారింగా నిర్వహించడం లేదని ప్రశ్నించారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రంలో విమోచన దినంను అధికారికంగా నిర్వహిస్తున్నాని గుర్తు చేశారు. తెలంగాణ విమోచన దినం అధికారింగా నిర్వహించాలని సెప్టెంబర్ 1 నుంచి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఉద్యమ పోరాటం చేస్తుందన్నారు. సెప్టెంబర్ 17న నిజామాబాద్‌లో బీజేపీ భారీ బహిరగం సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని టీఆర్ఎస్ ప్రభుత్వం ఆదికారంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గోలి రాము, ఎనగందుల కృష్ణమూర్తి, నినియర్ నాయకులు పెద్దపల్లి పురుషోత్తమం, మండల అధ్యక్షులు బొడకుంటి వెంకటేష్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీలో చేరికలు

గోదావరిఖని: వివిధ కార్మిక సంఘాలకు చెందిన పలువురు ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది బుధవారం ఏఐటీయూసీలో చేరారు. స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి మేరుగు రాజయ్య వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. యూనియన్‌లో చేరినవారిలో యాకయ్య, సదానందం, బాపు, కిట్టు, రమేష్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ ఉన్నారు. యూనియన్ నాయకుడు సీహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మడ్డి ఎల్లయ్య, రఘు, గండి ప్రసాద్, వెంకటస్వామి పాల్గొన్నారు.

నేడు కోల్‌కతాలో పదో వేజ్‌బోర్డ్ సమావేశం

ఆంధ్రజ్యోతిమంచిర్యాల: బొగ్గు గని కార్మికుల పదో వేతన కమిటి (వేజ్‌బోర్డ్)సమావేశం కోల్‌కతాలో గురువారం జరగనుంది. ఇందులో ఢిల్లీలో అంగీకరించిన బేసిక్, డీఏ, ఎఫ్‌డీఏ, అటెండెన్స్ బోనస్‌లపైన 20 శాతం వేతన పెంపు, 4 శాతం ప్రత్యేక కోల్‌ఫీల్డ్ అలవెన్సు కొనసాగింపుపై ఎన్‌సీడబ్ల్యూఏ (నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్) చేసుకునే అవకాశం ఉంది. అయితే ఎంఓయూ డ్రాఫ్ట్ నుంచి ఏడు రోజుల పనిదినాల ప్రతిపాదనను తొలగించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ సమావేశంలో కోల్ ఇండియా సీఎండీ సుతీర్థ భట్టాచార్య పాల్గొంటున్నారు. ఆయనకు ఇదే ఆఖరు సమావేశం అవుతుంది. గురువారం ఆయన పదవీ విరమణ గావించనున్నారు. ఆయన స్థానంలో అదనపు చార్జ్‌ను కోల్ ఇండియా డైరెక్టర్ పర్సనల్‌గా ఇటీవలనే ఎంపికైన ఆర్‌ఆర్ మిశ్ర కోల్ ఇండియా సీఎండీగా తీసుకోనున్నారు. సెప్టెంబర్1 నుంచి కోల్ ఇండియా సీఎండీగా తాత్కాలిక బాధ్యతలను మిశ్ర చేపడతారు.

కార్మికుల ఓట్లు 53,146

సంఘాలకు జాబితా అందజేసిన యాజమాన్యం

4వ తేది వరకు అభ్యంతరాల గడువు

గోదావరిఖని: సింగరేణి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రారంభమైంది. అక్టోబర్ 5న జరుగనున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకారం సింగరేణి యాజమాన్యం కార్మికుల సంఖ్యను సవివరంగా కార్మిక సంఘాలకు బుధవారం అందజేసింది. సెప్టెంబర్ 4వ తేది వరకు కా ర్మిక సంఘాలు ఓటరు లిస్టుపై తమ అభ్యంతరాలను తెలిపే అవకాశం ఉంది. ఆ తరువాత తుది ఓటరు లిస్టును ఎన్నికల అధికారి సీఎల్‌సీకి అప్పగిస్తారు. అయితే ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో సుమారు 600మంది కార్మికులు పదవీవిరమణ పొందే అవకాశం ఉంది. ఈ రెండు మాసాల్లో పదవీవిరమణ పొందిన కార్మికులు పోను మిగిలిన కార్మికులు అక్టోబర్ 5న జరిగే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నాటికి సింగరేణి కార్మికుల సంఖ్య 53వేల లోపే ఉంటుంది.

సింగరేణిలో డివిజన్ల వారీగా ఉన్న కార్మికుల వివరాలు...

భూపాపల్లిలో 6731, ఆర్‌జీ-1లో 6955, ఆర్‌జీ-2లో 4204, ఆర్‌జీ-3లో 5434 మంది కార్మిక ఓటర్లు ఉన్నారు. రామగుండం రీజియన్ మొత్తం 23,322 మంది ఓటర్లు ఉన్నారు.

అదేవిధంగా బెల్లంపల్లిలో 1722, మందమర్రిలో 6388, శ్రీరాంపూర్‌లో 11,768, ఎస్‌టీపీపీలో 76 మంది ఉన్నారు. బెల్లంపల్లి రీజియన్ మొత్తంలో 19,954 మంది ఉన్నారు.

కొత్తగూడెంలో 3685, మణుగూరులో 2865, ఇల్లందులో 1132, కార్పొరేట్‌లో 2188 మంది ఉన్నారు. కొత్తగూడెం రీజియన్ మొత్తం 9870 మంది ఓటర్లు ఉన్నారు.

ఎన్నికల సమరానికి గులాబీ దండు

- **సమన్వయ కమిటీ ఏర్పాటు**
- **మంత్రుల పర్యవేక్షణలో మంత్రాంగం**

గోదావరిఖని: సింగరేణి గుర్తింపు ఎన్నికలలో టీబీజీకేఎస్ నాయకులకు మద్దతుగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలే కాకుండా రాష్ట్ర మంత్రులనూ ప్రచారంలో దింపేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రచారానికి సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. కోల్‌బెల్ట్ ప్రాంత ఆరు జిల్లాలతో పాటు పూర్వపు జిల్లాల మంత్రులకు ఈ సమన్వయ కమిటీలో బాధ్యతలు అప్పగించారు. టీబీజీకేఎస్ యూనియన్ నుంచి 16 మంది కార్మిక నాయకులతో పాటు సింగరేణి ప్రాంతంలోని ఆయా ప్రాంత ఎమ్మెల్యేలు ప్రధాన బాధ్యులుగా వ్యవహరిస్తారు. ఇది కాకుండా రామగుండంకు రీజియన్‌కు మాజీ ఎంపీ, ప్రభుత్వ సలహాదారు వివేక్‌కు బాధ్యతలు అప్పగించారు. రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణతో పాటు ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్‌కు ఆర్‌జీ-1 బాధ్యతలు అప్పగించారు. ఆర్‌జీ-2 డివిజన్‌కు ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌ను బాధ్యుడిని చేశారు. బెల్లంపల్లి రీజియన్ శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాలకు అక్కడి ఎమ్మెల్యేలు నల్లాల ఓదెలు, చిన్నయ్య, కోవ లక్ష్మి, దివాకర్‌రావుతో పాటు ఎంపీ బాల్క సుమన్ ప్రధాన బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కు కూడా బెల్లంపల్లి ఏరియాలో ప్రచార బాధ్యతల్లో ఉంటారు. భూపాలపల్లికి సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎంపీ పసునూటి దయాకర్ బాధ్యులుగా వ్యవహరిస్తారు. ఖమ్మం జిల్లా కొత్తగూడెం, కొత్తగూడెం కార్పొరేట్ ప్రాంతంలో ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్, ఎంపీ శ్రీనివాస్ రెడ్డి బాధ్యులుగా ఉంటారు. ఇల్లందు, మణుగూరు డివిజన్‌లలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, ఎంపీ సీతారాం నాయక్ ఎన్నికల బాధ్యులు. బెల్లంపల్లి రీజియన్‌కు మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జోగు రామన్న, రామగుండం రీజియన్‌లో మంత్రులు కేటీఆర్, ఈటెల రాజేందర్ పర్యవేక్షిస్తారు. భూపాలపల్లి ప్రాంతంలో కడియం శ్రీహరి, కొత్తగూడెం రీజియన్‌లో తుమ్మల నాగేశ్వర్‌రావు ఎన్నికల రథసారధులుగా ఉన్నారు.

జాతీయ సంఘాలకు జీవన్మరణ సమస్య

- **ఈసారి 'గుర్తింపు'లోకి రాకుంటే మనుగడకే ముప్పు**
- **పొత్తులపై కుదరని సయోధ్య**

గోదావరిఖని: సింగరేణిలో అక్టోబర్ 5న జరగనున్న ఎన్నికలు జాతీయ కార్మిక సంఘాలకు జీవన్మరణ సమస్యగా మారాయి. ఇంతవరకు జరిగిన ఎన్నికల్లో జాతీయ సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్‌లు ప్రాతినిధ్య, గుర్తింపు కార్మిక సంఘాలుగా గెలుపొందాయి. ఈసారి ఎన్నికల్లో జాతీయ కార్మిక సంఘాలు గుర్తింపులోకి రానిపక్షంలో మనుగడ ప్రశ్నార్థంగా మారే అవకాశం ఉన్నది. ఈ విషయం ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్‌లను కలవరపరుస్తున్నది. డిపెండెంట్ ఉద్యోగాల నియామకాలు నిలిచిపోవడంతో టీబీజీకేఎస్‌కు సింగరేణి వ్యాప్తంగా కార్మికుల్లో వచ్చిన వ్యతిరేకత జాతీయ కార్మిక సంఘాలకు గుర్తింపుపై ఆశలను పెంచింది. అయితే ప్రభుత్వ, ప్రజా ప్రతినిధుల బలంతో పాటు టీబీజీకేఎస్‌కు ఉన్న నాయకత్వ బలాన్ని జాతీయ సంఘాలు తక్కువ అంచనా వేయడం లేదు.

ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ మధ్య పొత్తుకు సంబంధించిన ప్రాథమికమైన అవగాహన ఇప్పటికే కుదిరింది. ఇప్పటికే జాతీయ స్థాయిలో గురుదాస్ గుప్తా, సంజీవరెడ్డి లాంటి నాయకులు సింగరేణి ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలనే నిర్ణయాన్ని ప్రకటించారు. అయితే విధివిధానాలను ఏర్పరుచుకునే అంశమే అనేక సాంకేతిక ఇబ్బందులను కలిగిస్తున్నది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి పది రోజులు గడుస్తున్నా జాతీయ సంఘాల మధ్య పొత్తు విషయంలో ఎలాంటి పురోగతి లేదు. ఒక ఓటు రెండు గుర్తింపుల విధానం సంఘాల మధ్య పొత్తులకు అడ్డు పడుతున్నది. గతంలో ఐఎఫ్‌టీయూ రిజిస్ట్రేషన్ (బ్యానర్)పై ఏఐఎఫ్‌టీయూ కలిసి పనిచేసినప్పుడు ఏఐటీయూసీకి నష్టం జరిగింది. ప్రాతినిధ్యం పొందిన రెండు చోట్ల అధికారం పంచుకోవడంలో వైరుధ్యం పెరిగి విప్లవ కార్మిక సంఘాల మధ్య సుదీర్ఘకాలంగా ఉన్న స్నేహ బంధాన్ని విచ్ఛిన్నం చేసింది. కోడ్ ఆఫ్ డిసిప్లీన్ నిబంధనల ప్రకారం పొత్తుపెట్టుకున్న సంఘాలు ఏదో ఒక సంఘం రిజిస్ట్రేషన్‌పైనే పోటీ చేయాల్సి ఉంటుంది. ఆ సంఘానికి ఉన్న గుర్తును మాత్రమే ప్రచారం చేస్తారు. గుర్తు పెట్టుకున్న మరో సంఘానికి సంబంధించిన వ్యవహారాలేవి ఎన్నికల్లో కనిపించవు. ఎన్నికల తరువాత పొత్తు సంఘాల మధ్య అధికార వికేంద్రీకరణ సహేతుకంగా జరుగకుంటే ఎన్నికల్లో బ్యానర్ లేకుండా ఉన్న సంఘాలకు నష్టం వాటిల్లుతుంది. ఈ పరిణామమే సంఘాల మధ్య పొత్తు కుదరకుండా చేస్తోంది.

గుర్తింపు కార్మిక సంఘానికి ఇప్పుడున్న కార్మికుల దామాషా పద్ధతిలో చెక్ ఆఫ్ సిస్టం ద్వారా రూ.6లక్షల నుంచి రూ.8 లక్షలు నెలకు సరాసరి వైట్ మనీ సింగరేణి యాజమాన్యమే ఆ సంఘానికి చెల్లిస్తుంది. మొత్తం గుర్తింపు కాలంలో దాదాపు రూ.4 కోట్లు ఆ సంఘానికి ఆర్థిక ప్రయోజనాలు ఉంటాయి. ఈ ప్రయోజనం ఆ సంఘం మనుగడకు, అభివృద్ధికి దోహద పడుతుంది. ఇది లేని పక్షంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఐదేళ్లపాటు సంఘాన్ని సమర్థవంతంగా నడపడం కష్టతరం.

జాతీయ కార్మిక సంఘాల పోరాట నేపథ్యాలు, కార్మికుల హక్కుల సాధన, చరిత్ర తెలిసిన కార్మిక వర్గం అంతా పాతతరం కార్మికులే. ఇప్పటికే సింగరేణిలో పాతతరం కార్మికులు 50 శాతానికిపైగా తగ్గిపోయారు. కొత్తగా సింగరేణిలో చేరుతున్న కార్మికులకు జాతీయ కార్మిక సంఘాల చరిత్ర, పోరాటాలు తెలియనే తెలియవు. ఈసారి గుర్తింపులోకి రాకపోతే మరో ఐదేళ్లలో సింగరేణిలో కనీసం 10వేల నుంచి 15 వేలమంది పాతతరం కార్మికులు పదవీవిరమణ పొందుతారు. వీరుపోతే జాతీయ కార్మిక సంఘాల ఓటు బ్యాంకు తగ్గిపోతుంది.

● నాయకత్వ కొరత

ఇప్పుడు జాతీయ సంఘాలు గుర్తింపులోకి రాకపోతే ఐదేళ్లపాటు సంఘాన్ని నడిపించి ఆ తరువాత సింగరేణిలో ఆ సంఘాన్ని గుర్తింపులోకి తీసుకురాగల సమర్థవంతమైన, ఏకీకృతమైన నాయకత్వం జాతీయ సంఘాలకు లేదనే చెప్పాలి. ఏఐటీయూసీలో గట్టయ్య, సీతారామయ్య మినహా సింగరేణి స్థాయిలో కనిపించే నాయకుడు లేడు. సుదీర్ఘ కార్మిక పోరాటాల అనుభవం కలిగిన గట్టయ్య ఇప్పటికే వయోపరిమితితో ఉన్నారు. మరో ఐదేళ్ల వరకు ఆయన క్రియాశీలంగా పని చేసే పరిస్థితులు ఉండకపోవచ్చు. ఏఐటీయూసీలో కూడా అంతర్గతంగా కొంత వైరుధ్యాలు ఉన్నాయనే చర్చ జరుగుతోంది. ఇక హెచ్‌ఎంఎస్‌లో రియాజ్ అహ్మద్ మినహా ఆ స్థాయి నాయకుడు లేడు. ఐఎన్‌టీయూసీకి నాయకత్వ కొరత ఉంది. ఇప్పటికే రెండు వర్గాలుగా చీలిన ఐఎన్‌టీయూసీ జనక్ ప్రసాద్, నర్సింహారెడ్డి మినహా మరో నాయకుడు స్క్రీన్ మీద లేడు.

● హెచ్‌ఎంఎస్‌తో మంతనాలు

ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ ఎన్నికల పొత్తు అనధికారికంగా జరిగిపోయింది. ఈ రెండు సంఘాలతో పాటు మరో జాతీయ కార్మిక సంఘం హెచ్‌ఎంఎస్ కూడా జత కడితే గుర్తింపు ఎన్నికల్లో సునాయాసంగా విజయం సాధించవచ్చుననే అంచనాలు ఉన్నాయి. హెచ్‌ఎంఎస్ వేరుగా పోటీ చేస్తే త్రిముఖ పోటీలో టీబీజీకేఎస్‌కు ప్రయోజనం జరిగే అవకాశాలున్నట్టు సంఘాలు భావిస్తున్నాయి. హెచ్‌ఎంఎస్‌తో కలిసి పని చేస్తే బాగుంటుందనే చర్చ జాతీయ కార్మిక సంఘాల్లో నడుస్తోంది. ఈ నేపథ్యంలో పొత్తు విషయంలో హెచ్‌ఎంఎస్‌తో కూడా ఏదో ఒక స్థాయిలో సంప్రదింపులు జరిగే వాతావరణం సింగరేణిలో కనిపిస్తున్నది.

'ఏడు రోజుల పని విధానానికి ఒప్పుకోం'



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి

శ్రీరాంపూర్: ఏడు రోజుల పనివిధానానికి ఒప్పుకోమని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు నెలకు 18మస్టర్లు ఉంటేనే మూడు నెలల బోనస్ చెల్లించడానికి జాతీయ సంఘాలు ఒప్పందం చేస్తున్నాయని ఆయన అన్నారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కె-7గని గేట్ మీటింగ్‌లో ప్రసంగించారు. అలవెన్సులపై పెరుగుదల లేకుండా పెన్షన్ మూల వేతనం పేరుతో నెలకు 3వేల రికవరీ చేయడానికి ఒప్పందం చేశాయని ఆరోపించారు. ఏడు రోజుల పని విధానం, 16రోజుల మస్టర్లు ఉంటేనే భూగర్భ అలవెన్సు చెల్లింపు, ఐదు సంవత్సరాల వరకు పెరుగుదల లేని స్పెషల్ అలవెన్సులు అమలుకు ఒప్పందం చేసుకుని జాతీయ సంఘాలు కార్మికులను మోసగించాయని పేర్కొన్నారు. 30నెలల సగటు వేతనం లెక్కతో పెన్షన్ కోత, లీవులు, ఎల్‌టీసీ, వృత్తి సంక్షేమాలపై అలవెన్సులు ఊసెత్తకుండా జాతీయ సంఘాలు వేతన పెరుగుదల లేని ఒప్పందం చేశాయన్నారు. సింగరేణిలో కార్మికుల న్యాయమైన సమస్యలు, హక్కులు టీబీజీకేఎస్‌తోనే సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఎన్నికల కమిటి సభ్యులు అశోక్, వీరభద్రయ్య, చంద్రయ్య, రాఘవరెడ్డి, నెల్కి మల్లేష్, గంగయ్య పాల్గొన్నారు.

'జేబీసీసీఐ ఒప్పందాలను అమలు చేయిస్తాం'

యైటింక్లయిన్‌కాలనీ: జేబీసీసీఐలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో ఖచ్చితంగా అమలు చేస్తామని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రాజారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేజ్‌బోర్డు సభ్యత్వం ఉండి సింగరేణి లో గుర్తింపు సంఘాలుగా గెలుపొందిన సంఘాలు, టీబీజీకేఎస్‌ల ద్వంద వైఖరి కారణంగా ఒప్పందాలు అమలుకు నోచుకోలేదన్నారు. ఈవిలేకరుల సమావేశంలో హన్మంతు, కొంరయ్య, విజయ్‌కుమార్‌రెడ్డి, బుర్ర తిరుపతి, సుధాకర్ అహ్మద్‌పాష, ప్రభాకర్ పాల్గొన్నారు.

'మెరుగైన వేజ్‌బోర్డ్ సాధనకు కృషి'

శ్రీరాంపూర్: మెరుగైన వేజ్‌బోర్డుకు ఏఐటీయూసీ కృషి చేస్తుందని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కె-8గని గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ, బొగ్గు యాజమాన్యాల నిరంకుశ విధానాల వల్ల వేజ్‌బోర్డు ఆలస్యమైందన్నారు. 7రోజుల పని విధానం, మూడు నెలల బోనస్ మస్టర్లతో ముడిపెట్టడం వల్ల సమావేశం వాయిదా పడిందన్నారు. 31న జరిగే చర్చల్లో మూడు నెలల బోనస్ మస్టర్లతో సంబంధం లేకుండా వేజ్‌బోర్డు సాధిస్తామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కొట్టె కిషన్‌రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేశ్వర్ రావు, ఫిట్ కార్యదర్శి బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'టీబీజీకేఎస్‌కు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి'

మందమర్రి: టీబీజీకేఎస్ కార్మికులను అన్ని విధాలుగా మోసం చేసిందని ఆ సంఘానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సహాయ కార్యదర్శి బి.సుదర్శన్‌లు విమర్శించారు. బుధవారం ఏరియాలోని కేకే1గనిపై కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కోసం ప్రాణాలు త్యాగం చేసిన నాయకుల చరిత్రతమ యూనియన్‌దే అన్నారు. తమను గెలిపిస్తే మొదటి సంతకం వీఆర్‌ఎస్‌పైనే అని చెప్పి ఐదు సంవత్సరాల పాటు ఆ హక్కును సాధించారా అని ధ్వజమెత్తారు. గత కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంలో కార్మికులకు మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి గెలిచిన టీబీజీకేఎస్ నాయకులు కార్మికుల చందాల కోసం గొడవకు దిగారే తప్ప ఏ ఒక్క కార్మిక సమస్యను పరిష్కరించలేదన్నారు. సింగరేణిలో జాతీయ సంఘాలు వీఆర్‌ఎస్ కోసం సమ్మె చేస్తే యాజమాన్యానికి తొత్తుగా మారి సమ్మె విచ్ఛినానికి కుట్రలు చేసింది గుర్తింపు సంఘం నాయకులే అన్నారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్‌కు చెందినటువంటి పలువురు కార్యకర్తలు యూనియన్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు సోమిశెట్టి రాజేశం, నాయకులు సాంబయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.



ఏఐటీయూసీలో చేరుతున్న నాయకులు



మాట్లాడుతున్న వారసత్వ ఉద్యోగాల సాధన జేఏసీ నాయకులు

'టీబీజీకేఎస్ ఓటమే లక్ష్యంగా పనిచేస్తాం'

శ్రీరాంపూర్: సింగరేణిలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు ప్రకటించి, ఎగ్గొట్టిన టీఆర్ఎస్ సర్కారు తీరుకు నిరసనగా ఆ పార్టీ అనుబంధ టీబీజీకేఎస్ ఓటమే లక్ష్యంగా పనిచేస్తామని వారసత్వ ఉద్యోగాల సాధన జేఏసీ కన్వీనర్ కొమ్ముల శ్రీనివాస్, కోకన్వీనర్లు ఎర్రోళ్ల నరేష్ ప్రతినబూనారు. బుధవారం శ్రీరాంపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతేడాది ఆగస్టు 30న టీబీజీకేఎస్ నాయకులు వారసత్వ ఉద్యోగాలు అడిగిన కార్మిక బిడ్డలపై దాడి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ ఘటన జరిగి సంవత్సరం గడిచినప్పటికీ డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వకుండా కక్ష సాధిస్తున్నారని విమర్శించారు. ఆర్టికల్ 14, 16కు లోబడి వారసత్వ ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని హైకోర్టు తీర్పునిచ్చినప్పటికీ రాష్ట్ర సర్కారు ఆ దిశగా ప్రయత్నించడం లేదన్నారు. కార్మిక బిడ్డలకు జరిగిన నష్టాన్ని వివరిస్తూ సింగరేణి వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం చేస్తామన్నారు. వారసత్వ ఉద్యోగాల అమలుపై స్పష్టమైన వైఖరి లేకుండా జాతీయ సంఘాలు సైతం ఎన్నికలకు వెళ్తున్నాయని విమర్శించారు. రెండు రోజుల్లో ఆ యూనియన్లు తమ వైఖరి స్పష్టం చేయకపోతే వాటికి కూడా వ్యతిరేకంగా పని చేస్తామన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఇందారంలో ఓపెన్‌కాస్టు పేరుతో గ్రామాలను బొందల గడ్డలుగా మార్చే ప్రయత్నాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వారసత్వ ఉద్యోగాల సాధన కమిటి నాయకులు, ఓపెన్ కాస్టు వ్యతిరేక పోరాట సమితి నాయకులు ఫయాజ్, వొడ్నాల సతీష్, ఎనగందుల వెంకటేష్, రమేష్, శ్రీనివాస్, సతీష్, కుమారస్వామి, క్రాంతి, మహేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలు వినని వారు ఎలా పరిష్కరిస్తారు?'

జన్నారం: విద్యార్థుల సమస్యలు వినని వారు విద్యారంగ సమస్యలను ఎలా పరిష్కరిస్తారని డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరిని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు దుంపల రంజిత్‌కుమార్ వ్యాఖ్యానించారు. బుధవారం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ మనోహర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం జన్నారం మండలంలో పర్యటించిన ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి, సమస్యలను విన్నవించుకుందామని వచ్చిన విద్యార్థులను కనీసం దగ్గరకు కూడా రానివ్వలేదన్నారు. జన్నారం మండలకేంద్రంలో అనేక సమస్యలున్నా వాటి పరిష్కారానికి ఎలాంటి హామీ దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, పవణ్‌కుమార్, రాకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ రోడ్డును పట్టించుకోరా?

● వరినాట్లు వేసి గిరిజనుల నిరసన

దండేపల్లి: దండేపల్లి మండలం కోర్విచెల్మ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గోండుగూడ(మదాపూర్)కు వెళ్లే రహదారి బురదమయంగా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో బుధవారం గిరిజనులు, స్థానికులు, రైతులు రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఇక్కడి గిరిజనులకు వివిధ పనుల కోసం ముత్యంపేట, లక్షెట్టిపేట, దండేపల్లి వెళ్లాలంటే ఈ దారే దిక్కు. ఇటీవలి వర్షాలకు అస్తవ్యస్తంగా మారడంతో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి గోండుగూడ రోడ్డును బాగుచేయాలని కోరుతున్నారు.



రహదారిపై నాట్లు వేస్తున్న గిరిజనులు, రైతులు

నాయకులొస్తున్నారు!

● 'గుర్తింపు' ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీల పావులు ● అనుబంధ సంఘాల తరుపున ప్రచారానికి నేతల ఏర్పాట్లు

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల)

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అన్ని రాజకీయపార్టీలు వ్యూహరచన చేస్తున్నాయి. అధికార టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం, టీడీపీ తదితర పార్టీలు గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. ఇప్పటికే రంగంలోకి దిగిన నాయకులు, రాజధాని కేంద్రంగా చర్చల్లో మునిగితేలుతున్నారు. ఒకటి, రెండు రోజుల్లో క్షేత్రస్థాయి పర్యటనలకు సిద్ధమవుతున్నారు.

● గెలుపు ప్రతిష్ఠాత్మకం

ఆరుజిల్లాల పరిధిలోని 16 అసెంబ్లీ, 5 లోక్‌సభ స్థానాలను ఈ ఎన్నికలు ప్రభావితం చేస్తాయి. ఒకరకంగా 2019 సార్వత్రిక ఎన్నికల్లో తలపడే పార్టీల భవిష్యత్‌ను ఎంతోకొంత నిర్దేశిస్తాయి. అందుకే అన్ని పార్టీలూ విజయంపై కన్నేశాయి. ముఖ్యంగా టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, అధికార టీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్‌ను ఎలాగైనా ఓడించాలనే పట్టుదలతో ఉన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్, సీపీఐ అనుబంధ సంఘాలు ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ పొత్తు పెట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయా నాయకుల నడుమ ఇప్పటికే రెండు, మూడుసార్లు చర్చలు జరిగాయి.

● ప్రచారానికి తరలిరానున్న నేతలు

అధికార టీఆర్ఎస్ ఇప్పటికే గుర్తింపు ఎన్నికల్లో విజయంపై దృష్టిసారించింది. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత, కోల్‌బెల్ట్ పరిధిలోని ప్రజాప్రతినిధులతో భేటీ అయ్యి ఎన్నికల్లో విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఆ పార్టీ తరుపున మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, ఈటల రాజేందర్, కేటీఆర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, జోగు రామన్న, ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జీ వివేకానంద్, ఎంపీలు బాల్కసుమన్, యూనియన్ గౌరవాధ్యక్షురాలు ఎంపీ కల్వకుంట్ల కవిత, ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, విప్ నల్లాల ఓదెలు తదితరులు రంగంలోకి దిగే అవకాశాలున్నాయి. బీజేపీ అనుబంధ సంఘం బీఎంఎస్‌కు పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడమేగాక, కేంద్ర కార్మిక మంత్రి బండారు దత్తాత్రేయ సేవలను వినియోగించుకోవాలని భావిస్తున్నది. ఈమేరకు సంప్రదింపులు జరుగుతుండగా, ఆయన ప్రచారంలో పాల్గొనే అవకాశాలున్నాయి. బీజేపీ శాసనసభాపక్షనేత కిషన్ రెడ్డితోపాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్‌ను కూడా రంగంలోక దించాలని బీఎంఎస్ నాయకులు భావిస్తున్నారు. సీపీఐ జాతీయ, రాష్ట్ర నాయకులు తాజా ఎన్నికలపై దృష్టిసారించారు. ఐఎన్‌టీయూసీ తరుపున పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమారెడ్డి, మాజీ మంత్రుల బట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, తదితరులు ప్రచారం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీరితో పాటు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు కూడా రంగంలోకి దిగవచ్చని తెలుస్తున్నది. టీడీపీ నుంచి రేవంత్‌రెడ్డి, ఎల్ రమణ, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పర్యటించవచ్చు. సీపీఎం తరుపున రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రచారంలో పాల్గొంటారని తెలుస్తున్నది. మొత్తానికి రెండు, మూడు రోజుల్లో ప్రచారం ఊపందుకునే అవకాశం కనిపిస్తున్నది.

బంగారు తెలంగాణ కాదు కబ్జాల తెలంగాణ

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్

చెన్నూర్: 'ఇది బంగారు తెలంగాణ కాదు.. భూకబ్జాల తెలంగాణ' అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కుమ్మరికుంట శిఖం భూముల్లో వెలుస్తున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం టీడీపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో భూకబ్జాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందన్నారు. భూకబ్జాల్లో అధికార పార్టీ నాయకులే అసలు సూత్రధారులని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ అంటూ భూకబ్జాలకు ఆజ్యం పోస్తున్నాడనీ, మియాపూర్, మంచిర్యాల, చెన్నూర్.. ఇలా ఎక్కడ చూసినా భూకబ్జాల్లో టీఆర్ఎస్ నాయకులదే పై చేయని విమర్శించారు. చెన్నూర్ కుమ్మరికుంట శిఖం 916 సర్వే నెంబర్‌లో అర్ధరాత్రి అక్రమ కట్టడాలు నిర్మిస్తుంటే సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. అక్రమ నిర్మాణదారుల నుంచి టీఆర్ఎస్ నాయకులే లక్షల రూపాయలు దిగమింగి ఇప్పుడు ఓ వర్గం వారు అడ్డుకోవడం మరో వర్గం వారు అండగా నిలవడం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుందన్నారు. చెన్నూర్‌లో అక్రమ నిర్మాణాలకు స్థానిక ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్, ఎంపీ బాల్క సుమన్ పూర్తి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగు రోజుల క్రితం జైపూర్‌లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ వట్టి బూటకమన్నారు. ప్రాజెక్టు పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల నిర్మాణాల వల్ల వేలాది ఎకరాల భూములు ముంపుకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ముందుగా సర్వే నిర్వహించి బ్యారేజీలు నిర్మించాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ దిలీప్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆడెపు బుచ్చన్న, జూల లక్ష్మణ్, గాజుల ప్రతాప్, పట్టెం తిరుపతి, సంపత్, కాసాల సాగర్, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ దిలీప్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న టీడీపీ నాయకులు



రాంచెరువులో ఆక్రమణలను పరిశీలిస్తున్న కలెక్టర్ కర్ణన్

ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు

● కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ● రాంచెరువు, 324 సర్వే నంబర్‌లోని ఆక్రమణల పరిశీలన

(ఆంధ్రజ్యోతి, మంచిర్యాల)

మంచిర్యాలలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ చెప్పారు. ఈ మేరకు ఆయన అధికారులతో కలిసి బుధవారం రాంచెరువుతో పాటు 324 సర్వే నంబర్‌లోని ఆక్రమణలను స్వయంగా పరిశీలించారు. చెరువుకు హద్దుల ఏర్పాటు చేసి, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. మంచిర్యాల, నస్పూర్ మండలాల్లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేకంగా సర్వే బృందాలను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. వారం రోజుల్లో ప్రభుత్వ భూములపై సమగ్ర నివేదిక ఇవ్వాలని వెంట వచ్చిన రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆక్రమణలను తొలగించి, రాంచెరువుకు పూర్వవైభవం తీసుకురావాలని నీటిపారుదల శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆయన వెంట నీరుపారుదల శాఖ ఈఈ వేణు గోపాల్, సంబంధిత అధికారులు ఉన్నారు.

కస్తూర్బాలో మంత్రి ఆకస్మిక తనిఖీ

● ప్రిన్సిపాల్ గైర్హాజరుపై ఆగ్రహం

తాండూర్: తాండూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను బుధవారం దేవాదాయ శాఖ మంత్రి ఐకే రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సమయంలో కస్తూర్బా ప్రిన్సిపాల్ లేకపోవడంతో రిజిస్టర్‌ను తనిఖీ చేయగా రెండు రోజులుగా విధులకు హాజరుకావడం లేదని తెలిసింది. దీంతో ఆగ్రహించిన మంత్రి, తాను సందర్శించినప్పుడు ప్రిన్సిపాల్ గైర్హాజరయ్యారని రిజిస్టర్‌లో రాశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాల పరిస్థితిని తెలుసుకున్నారు. మెనూ పాటిస్తున్నారా లేదా? అంటూ ఆరా తీశారు. ప్రస్తుతం అంతా బాగానే ఉందని విద్యార్థులు మంత్రికి వివరించారు. పాఠశాల ప్రహరీ అసంపూర్తిగా ఉందని, పూర్తి చేయించేందుకు సహకరించాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మంత్రిని కోరారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ గట్టు మురళీధర్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాసాడి శ్రీరాములు, తదితరులు ఉన్నారు.




విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి అల్లోల


సార్వజనిక గోపాలకృష్ణమందిర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం

ఈ గణపతి ఉత్సవాలకు 98 ఏళ్లు

- సార్వజనిక్ గోపాల్ కృష్ణమందిర్ కమిటీ రికార్డు
- 1919లో తొలిసారి ప్రతిష్ఠించిన నారాయణ్ వాఘే
- హత్తి గణేశ్ మండలి ఆధ్వర్యంలోనూ 96 ఏళ్లుగా వేడుకలు

భైంసా: నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని స్థానిక 'సార్వజనిక్ గోపాల్ కృష్ణమందిర్ కమిటీ' ఆధ్వర్యంలో గత 98 ఏళ్లుగా గణేశ్ ఉత్సవాలు నిరాటంకంగా సాగుతున్నాయి. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ ఆధ్వర్యంలో మహా రాష్ట్రలోని పూణేలో తొలిసారిగా సామూహిక గణేశ్ నవరా త్రులు ప్రారంభమయ్యాయి. అంతకుముందు వినాయక మట్టి విగ్రహాలను కేవలం ఇళ్లలోనే ప్రతిష్ఠించి, పూజించేవారు. ప్రజలను సంఘటితం చేసి, స్వాతంత్ర్యోద్యమం దిశగా కార్యోన్ముఖులను చేసేందుకు తిలక్ సామూహిక వేడుకలకు శ్రీకారం చుట్టారు. అప్పట్లో పూణేలో నిర్వహించిన గణేశ్ నవరత్రి ఉత్సవాల్లో భైంసా పట్టణం బ్రాహ్మణ్‌గల్లీకి చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు నారాయణ్ వాఘే పాల్గొన్నారు. అదే స్ఫూర్తితో పట్టణంలోని స్థానిక పురాతన గోపాల కృష్ణమందిర్‌లో మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహా న్ని 1919లో తొలిసారి ప్రతిష్ఠిం చారు. నాటి నుంచి నేటి వరకు గోపాలకృష్ణ మందిర్‌లో విగ్రహ ప్రతిష్ఠాపన జరుగుతున్నది. పట్టణ పరిధిలో ఇప్పటికీ గోపాల్ కృష్ణమందిర్‌లో వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించిన మీదటే వినాయక చవితి వేడుకలు ప్రారంభమవుతాయి. నిమజ్జనం రోజు సైతం ఈ విగ్రహం వద్దే తొలిపూజలు నిర్వహించి, శోభయాత్ర ప్రారంభిస్తారు.


భైంసాలో తొలిసారిగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించిన నారాయణ్‌రావ్ వాఘే

● హత్తి గణేశ్ మండలి ఆధ్వర్యంలో 96 ఏళ్లుగా..

భైంసా పట్టణంలోని హత్తి గణేశ్ మండలి ఆధ్వర్యంలో 96 సంవత్సరాలుగా వినాయక ఉత్సవాలు జరుగుతున్నాయి. గోపాల్‌కృష్ణ మందిర్‌లో నారాయణరావ్ వాఘే చూపిన స్ఫూర్తితో హత్తి గణేష్ మండలిగా ఏర్పడ్డ కొందరు నాయీ బ్రాహ్మణులు, ఇతరులు భట్టిగల్లీలో వినాయక విగ్రహన్ని ప్రతిష్ఠిస్తూ వస్తున్నారు. 96 సంవత్స రాలుగా వీరు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తు న్నారు. ఈ గణేష్ మండలి వారు నిమజ్జనోత్సవ శోభయాత్రకు ఏనుగు ఆకారంలో తయారు చేసిన తోపుడు బండినే వినియోగిస్తున్నారు. ఈ రెండు గణేశ్ మండళ్ల సభ్యులు సంస్కృతీసంప్ర దాయాలు, అచార వ్యవహారాలను ప్రతి బింబించేలా వేడుకలను ఆద్యంతం కన్నుల పండువగా నిర్వ హిస్తు న్నారు. అధుని కతకు ఏమా త్రం చోటు లేకుండా భజనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతారు.


హత్తి గణేష్ మండలి ప్రతిష్ఠించిన విగ్రహం



ఆధ్యాత్మిక మార్గంలో మహాగాం

అదో మారుమూల గిరిజన గ్రామం. పేరు మహాగాం. అక్కడ అందరూ ఆదిమ గోండులే. మొదట్లో మద్యం, మాంసం ఏరులై పారేది. కానీ 1950లో గ్రామంలోకి సూరోజి బాబా అడుగుపెట్టారు. విద్యాశ్రమాన్ని ప్రారంభించారు. ఏది మంచో, ఏది చెడో చెబుతూ, అందరినీ క్రమంగా ఆధ్యాత్మిక మార్గంలోకి మళ్లించారు. ఇప్పుడక్కడ మద్యం లేదు. మాంసం లేదు. గొడవలు లేవు. బాబా భౌతికంగా లేకున్నా ఆయన వెలిగించిన దీపం వెలుగులు ప్రసరిస్తూనే ఉన్నది. ఆయనచూసిన మార్గంలోనే మహాగాం పయనిస్తున్నది. పూర్తిశాంతిసామరస్యాలతో, శ్రమైక జీవన సౌందర్యంతో అలరారుతున్నది.

◆ సిర్పూర్(యు)

- ● సూరోజీ బాబా తీర్చిదిద్దిన గ్రామం
- ● అక్కడ మద్యం, మాంసం నిషేధం

కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ) మండల పరిధిలోని మాహాగాం ఆధ్యాత్మిక గ్రామం. ఇక్కడ మద్యం, మాంసం పూర్తిగా నిషిద్ధం. గ్రామంలో సూమారు 500 గిరిజన కుటుంబాలు జీవిస్తున్నాయి. 1950లో వ్యవసాయరీత్యా అడుగుపెట్టిన సంత్ సూరోజీబాబాతో మాహాగాంపై వెలుగుప్రసరించింది. ఆ మాహానీయుడి ఆగమనం గ్రామస్థుల జీవన విధానాన్ని పూర్తిగా మార్చివేసింది. బాబా నిరాడంబరత, సేవా కార్యక్రమాలకు అదివాసులు ఆకర్షితులయ్యారు. ఫలితంగా అదివాసులు ఆధ్యాత్మిక మార్గం వైపు అడుగులు వేశారు. ఈ క్రమంలో మద్యం, మాంసాన్ని పూర్తిగా నిషేధించారు. ఇక్కడ మేకలు, కోళ్ల పెంపకం లేనేలేదు. గ్రామస్తులంతా శాఖాహారులే. గ్రామంలో ప్రభుత్వ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల ఉంది. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలుండగా విద్యార్థులు, చిన్నారులు, బాలింతలకు సరఫరా అవుతున్న గుడ్లను సైతం ముట్టరు. వీటికి బదులుగా ఇక్కడ పండ్లు, మిఠాయిలను పౌష్టికాహారంగా పంపిణీ చేస్తున్నారు. దీంతో పాటు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా ఇంటింటా మొక్కలు పెంచుతున్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ గౌరవంగా, అప్యాయంగా పలకరించుకుంటారు. మర్యాదను ఇచ్చిపుచ్చుకోవడంలో వీరికివీరే సాటి. వ్యవసాయంపై ఆధారపడి స్వయం కృషితో కుటుంబ పోషణ చేసుకుంటూ, అభివృద్ధికి బాటలు పరుచుకుంటున్నారు.


గ్రామంలోని సూరోజీ బాబా విగ్రహం వద్ద పూజలు చేస్తున్న గ్రామస్తులు

● సంత్ సూరోజి బాబా ప్రస్థానం..

సంత్ సూరోజి బాబా మాహారాష్టలోని కిన్వట్ తాలుకా పరిధిలోగల సోనేగామ్‌లో ఓ నిరుపేద కుటుంబంలో 1899లో జన్మించారు. 14వ ఏటనే వివాహితుడైన సూరోజి, భూమికోసం భుక్తి కోసం 1950లో తెలంగాణలోని మాహాగాంకు మకాం మార్చారు. పురి గుడిసెలో జీవనం గడుపుతూ స్థానిక కైలాస్‌టేకడిలో భోజనం లేకుండా మొదటి విడత 9నెలలు, రెండవ విడతలో నెలా 15రోజులు, మూడోవిడతలో 11నెలలు కఠోర తపస్సు చేశారు. అనంతరం అదివాసులతో మమేకమై వారిని ఆధ్యాత్మిక మార్గం వైపు మళ్లించారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని హితబోధ చేశారు. ఇంటింటా మక్క గట్క, జొన్నలు సేకరించి చిన్నారుల చదువు కోసం విద్యాశ్రమాన్ని నెలకొల్పారు. వారికి నిత్యం భోజన సదుపాయం కల్పిస్తూ విద్యనందిస్తున్న తరుణంలో తిర్యాని మండలం గిన్నేధరికి చెందిన సిడాం మారు మహారాజ్, కంచన్‌పెల్లికి చెందిన ఆత్రం భగవంతరావ్ మాహారాజ్, గాదిగూడకు చెందిన భీంరావ్ మహారాజ్, ఇంద్రవెల్లి మండలంలోని ఉమ్రిగ్రామ గంగారాం మహారాజ్ సూరోజితో భేటీ అయ్యారు. అనంతరం వారు విద్యాశ్రమాన్ని ప్రభుత్వపరం చేయాలని సంకల్పించారు. అప్పటి అదివాసీ ఐఏఎస్, కలెక్టర్ మడావి తుకారాంను సంప్రదించగా దానిని ఆశ్రమపాఠశాలగా మార్పించారు. ఈ పాఠశాలలో చదువుకున్నవారంతా ప్రస్తుతం ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. సురోజిబాబా శిష్యురాలు మెస్రం జంగుబాయి సైతం అదేబాటలో పయనిస్తున్నారు. ప్రస్తుతం ఆమె గురుదేవ సేవామండలి పీఠాధిపతిగా ఉన్నారు. ఏటా మహాశివరాత్రి పర్వ దినాన సొంత ఖర్చులతో నిరుపేద జంటలకు సాముహిక వివాహాలు చేయిస్తున్నారు. దైవదర్శనం కోసం రాకపోకలు చేస్తున్న వారికి అన్నదానం చేస్తూ ఆశీస్సులందిస్తున్నారు. ఎక్కడో పుట్టి పెరిగిన సురోజిబాబా గిరిజన ప్రాంతమైన మహాగాంలో స్థిరపడి అదివాసులను చైతన్యవంతులను చేసి వారికి చీకటి బతుకుల నుంచి విముక్తి కల్పించారు. 1985లో బాబా మరణానంతరం గ్రామస్థులు సూరోజి పేరిట సామూహిక ప్రార్థనామందిరం నిర్మించుకున్నారు. అందులో బాబావారి విగ్రాహన్ని ప్రతిష్ఠించి, అనునిత్యం ప్రార్థనలు, పూజలు నిర్వహిస్తున్నారు.

బాబా సేవలు చిరస్మరణీయం..


- మెస్రం తానుపటేల్



సూరోజిబాబా సేవలు చిరస్మరణీయం. ఆయన నెలకొల్పిన విద్యాశ్రమంలో ఎంతో మంది గిరిజనులు చదువుకొని మంచి స్థానాల్లో స్థిరపడ్డారు. బాబా ఉపదేశాలు, గ్రామస్థులను ఎంతగానో ప్రభావితం చేశాయి. ప్రతి ఒక్కరి జీవన వికాసానికి తోడ్పడ్డాయి.

బాబా శిష్యురాలైనందుకు గర్వంగా ఉంది..

-మెస్రం జంగుబాయి



సంత్ సూరోజిబాబా గ్రామంలోకి వచ్చి మా జీవితాలను మార్చేశారు. అందరినీ చైతన్యవంతులుగా మార్చారు. గిరిజన పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పారు. ఆయన చేసిన సేవలను మరువలేం. ఆయన చూసినా ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తున్నాం. సూరోజి శిష్యురాలైనందుకు గర్వంగా ఉంది.


ప్రాజెక్టు మత్తడి నుంచి వాగులోకి వెళ్తున్న వరద నీరు

నిండిన నీల్వాయి

- దూకుతున్న మత్తడి
- వరదనీటిలో మునిగిన తాత్కాలిక వంతెన
- 25 గ్రామాలకు తెగిన సంబంధాలు
- నాటుపడవలను ఆశ్రయిస్తున్న ప్రజలు

ఇటీవల కురుస్తున్న వర్షాలకు వేమనపల్లి మండలంలోని నీల్వాయి ప్రాజెక్టు నిండి, మత్తడి దూకుతున్నది. దీంతో గొర్లపల్లి వాగులో ఉధృతి పెరిగి, తాత్కాలిక వంతెన మునిగింది. ఫలితంగా 25 గ్రామాలకు బాహ్యప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నాటుపడవల మీద వాగు దాటాల్సి వస్తున్నది.

◆ కోటపల్లి

● వారం దాకా ఇదే పరిస్థితి..

మంగళవారం నుంచే మత్తడి దూకుతుండగా, మరో వారం దాకా ఇదే పరిస్థితి ఉంటుంది. వర్షాలు కొనసాగితే ఇంకా ఎన్ని రోజులు పడుతుందో చెప్పలేం. మండలంలోని మెజారిటీ గ్రామాలన్నీ వాగు అవతలే ఉన్నాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. వివిధ పనుల కోసం వచ్చే రైతులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు నాటుపడవల్లోనే వాగు దాటాల్సి వస్తున్నది. ప్రస్తుతం వరద నీటిలో తాత్కాలిక వంతెన పూర్తిగా మునిగిపోయింది. దీనిపై మట్టి రోడ్డు కొట్టుకపోయింది. మరమ్మతులు చేయాలంటే వంతెన బయటపడాలి. ప్రాజెక్టు నిండుకుండలా మారడంతో ఏ చిన్న వర్షానికైనా అలుగుపారే అవకాశముంది. ఇంతకాలం ప్రాజెక్టులో నీరు లేకపోవడంతో తాత్కాలిక వంతెన మీదుగా రాకపోకలు సాగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో రవాణా సౌకర్యాలనుపునరుద్ధరించాలంటే కొన్ని రోజులు పట్టే అవకాశముంది. ప్రస్తుతం చెన్నూర్ నుంచి ప్రయాణికులతో వస్తున్న ప్రైవేట్ వాహనాలు, వాగు వద్ద దింపి, ఇక్కడికి వచ్చిన వారిని ఎక్కించుకొని వెళ్తున్నాయి. మధ్యలో నాటు పడవల్లో ప్రయాణం తప్పడం లేదు. కాగా, వీటిలో పరిమితికి మించి ఎక్కిస్తే మునిగే ప్రమాదముంది. అందువల్ల ఒక్కో పడవలో నలుగురి నుంచి ఐదుగురిని మాత్రమే తరలించాలని ఎస్సై భూమేశ్ నాటు పడవల యజమానులకు సూచించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, వాగుపై శాశ్వత వంతెన నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


నాటుపడవలో వాగు దాటుతున్న ప్రజలు

'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత ఎవరు?

1. **'ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017'కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)
2. **చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?**
ఎ) చెన్ లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్ (ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్)
3. **పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?**
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్ (స్పెయిన్)
4. **ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?**
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)
5. **ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?**
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా
6. **భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?**
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్
7. **ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన 'నంగ్‌తాంగ్ తంపక్' గ్రామం ఏ రాష్ట్రంలోనిది?**
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్
8. **తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?**
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజౌరి
9. **అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?**
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్

10. **రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?**

ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా

11. **జాతీయ క్రీడా దినోత్సవం?**
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30
12. **ఇటీవల మరణించిన టోని డిబ్రమ్‌కి సంబంధించి సరైనది?**
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ
13. **101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?**
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత
14. **ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?**
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్
15. **ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూల్
16. **దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?**
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై
17. **ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?**
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి
18. **'గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు'గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?**
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్ , ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్ .బి.లోకూర్, ఎన్ .వి.రమణ, రణబీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్


ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. **ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?**
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి
20. **దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ 'విస్తారా'తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?**
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)
21. **రైల్వే బోర్డు నూతన చైర్మన్?**
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్థుతి నారాయణ్ కాకరే డి) అశ్వని లోహాని
22. **ఒడిశా ప్రభుత్వం అందించే 'బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్'ని 2016కి గాను పొందింది?**
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్ .ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్ రావు
23. **తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?**
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి
24. **కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన 'స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్'ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?**
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)
25. **ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?**
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి)సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)
26. **ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?**
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ
27. **ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?**
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్
28. **జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?**
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్
29. **లింగ సమానత్వం కోసం 'జండర్' ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?**
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా
30. **భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి 'విదేశీభవన్'ను ఏ నగరంలో ప్రారంభించారు?**
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు
31. **ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?**
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా

32. స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన 'మిస్ ట్రాన్స్‌క్వీన్-2017' విజేత?

ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ

33. **ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?**
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు
34. **2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?**
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ
35. **నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?**
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది
36. **షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?**
ఎ) ఫోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హాంగ్జౌ(చైనా)
డి) జొహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)
37. **2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?**
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్
38. **బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?**
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్
39. **'జాఠ్'లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?**
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. **2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?**
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) బి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్ / మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్ కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ - **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆర్థోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) అస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపొడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ ఫెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ద్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
